ప్రజాశక్తి
శుక్రవారం 3 మే 2024
12 పేజీలు

కర్నూలు

నంద్యాల

# ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

**- టిడిపి, వైసిపి గెలిస్తే అభివృద్ధి జరగదు**
**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి**

కాంగ్రెస్ అభ్యర్థుల పరిచయ కార్యక్రమంలో వేదిక పైన అభివాదం చేస్తున్న సిపిఎం నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను ఓడించి, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకున్నప్పుడే భారత దేశాన్ని కాపాడుకోగలమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల పరిచయ కార్యక్రమం గురువారం నంద్యాలలోని సిపిఎం కార్యాలయం వద్ద ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి జె. లక్ష్మి నరసింహ యాదవ్, నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి గోకుల్ కృష్ణా రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.ఏసురత్నం, కాంగ్రెస్ నాయకులు చింతల మోహన్ రావు, దాసరి చింతలయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అంబానీ, ఆదానీలను కుబేరులను చేయడం కోసమే ఉన్నారని విమర్శించారు. ప్రపంచంలోనే అనేక సూచికల్లో భారతదేశం అట్టడుగున ఉందన్నారు. కరోనా సమయంలో మోడీ ప్రభుత్వం ప్రజలను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. ఈ పదేళ్ల కాలంలో ధరలు, నిరుద్యోగ సమస్య, రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని అన్నారు. నరేంద్ర మోడీ మతోన్మాదన్ని రెచ్చగొట్టి తద్వారా అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హిందూ మహిళల మెడల్లో తాళిలు

వార్త 3లో

# బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తి చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన**

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి అన్ని జిల్లాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కర్నూలు కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను అదేశించారు. గురువారం కర్నూలులోనే స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణ కార్యాలయంలో సాధారణ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇవిఎం కమిషనింగ్ మొదలైనందున తొలుత అసెంబ్లీ నియోజకవర్గాలకి ప్రాధాన్యతనిస్తూ బ్యాలెట్ పేపర్లు డిస్పాచ్ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. 16 మంది కంటే ఎక్కువ అభ్యర్థులు ఉండి రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సిన పార్లమెంట్ నియోజకవర్గాలు ఏవైతే ఉంటాయో అవి మాత్రం

వార్త 3లో



మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

# ప్రశాంత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు**

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

మాట్లాడుతున్న కలెక్టర్

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు వెల్లడించారు. గురువారం కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్‌లో ఎన్నికల నిర్వహణ, సీజర్ మేనేజ్మెంట్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై మీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ, స్క్రుటినీ, పరిశీలన ముగిసిన అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తింపు చిహ్నాలు ఇచ్చామన్నారు. నంద్యాల పార్లమెంట్లో 31 అభ్యర్థులు, జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో 16 మంది కన్నా ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో అన్ని పోలింగ్ బూతులలో రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ

వార్త 3లో

# కష్టాలు తీరుస్తా... ఆదరించండి

**- ప్రజా సమస్యలు పట్టని అధికార ప్రతిపక్షాలు - గెలిపిస్తే మంచినీటి, డ్రెయినేజీ రోడ్లు సమస్యలు పరిష్కరిస్తా**
**- సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయి**

**ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్**

ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే ప్రజల కష్టాలు తీరుస్తానని పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయి అన్నారు. గురువారం ఆయన నగరంలోని విట్టల్‌నగర్ తారకరామ్ నగర్, కృష్ణానగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా విట్టల్ నగర్‌లో రోడ్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. వర్షం వస్తే చిత్తడిగా

వార్త 3లో

ప్రచారం నిర్వహిస్తున్న గౌస్‌దేశాయ్

# ఎమ్మిగనూరులో పోటా పోటీ

**- ఐదు సార్లు ఎమ్మెల్యేగా బివి మోహన్ రెడ్డి - దామోదరం సంజీవయ్య, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇక్కడి నుంచే ప్రాతినిధ్యం**

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

**ఎమ్మిగనూరులో ఈ సారి ఎన్నికల్లో పోటాపోటీ నెలకొననుంది. ఎమ్మిగనూరు అసెంబ్లీ స్థానానికి 10 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. టిడిపి తరపున మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి, వైసిపి తరపున మాజీ ఎంపీ బుట్టా రేణుక, కాంగ్రెస్ తరపున ఖాసిం వలీ బరిలో ఉన్నారు. ముగ్గురూ ప్రచారంలో దూసుకు పోతున్నారు. తమదే విజయం అని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు....**

నియోజకవర్గాల పునర్విభజన తరువాత ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం యథాతథంగా ఉంది. ఎమ్మిగనూరు మండలానికి చెందిన 18 గ్రామాలు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉండగా, 2 గ్రామాలు పత్తికొండ నియోజకవర్గంలో ఉండేవి. ప్రస్తుతం ఆ మండలాన్ని పూర్తిగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చేర్చారు. పత్తికొండ నియోజకవర్గం నుండి గోనేగండ్ల మండలం కొత్తగా వచ్చి చేరింది. ఓటర్ల తుది జాబితా ప్రకారం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మొత్తం 2,43,067 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 1,19,769 మంది పురుష ఓటర్లు, 1,23,253 మంది మహిళా ఓటర్లు, 45 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మిగనూరు అసెంబ్లీ స్థానానికి 10 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. టిడిపి తరపున మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి, వైసిపి తరపున మాజీ ఎంపీ బుట్టా రేణుక, కాంగ్రెస్ తరపున ఖాసిం వలీ బరిలో ఉన్నారు. ముగ్గురూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. తమదే విజయం అని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి కె.చెన్నకేశవరెడ్డి గెలుపొందారు. దాంతో మూడో సారి ఆయన అసెంబ్లీలో అడుగు పెట్టారు. టిడిపి అభ్యర్థి బివి.జయనాగేశ్వరరెడ్డి మీద 25,610 ఓట్ల మెజార్టీ సాధించారు. 2014 ఎన్నికల్లోయ వైసిపి తరపున పోటీ చేసిన చెన్నకేశవరెడ్డి కుమారుడు కె.జగన్మోహన్‌రెడ్డిపై 14,361 ఓట్ల ఆధిక్యంతో టిడిపి అభ్యర్థి బివి.జయనాగేశ్వరరెడ్డి గెలుపొందారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి కె.చెన్నకేశవరెడ్డి విజయం సాధించారు. మాజీ మంత్రి బి.వి.మోహన రెడ్డిని ఓడించారు. చెన్నకేశవరెడ్డి 2004 ఎన్నికలలో కూడా ఆయన పైనే విజయం సాధించారు. మోహనరెడ్డి

వార్త 3లో

# మేడే రోజు పారిశుధ్య కార్మికులకు తప్పని పస్తులు

**ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్**

నాలుగు నెలలుగా జీతాలివ్వకుండా, ఇఎస్ఐ, పిఎఫ్ లాంటి ప్రభుత్వ చట్టాలను రెడ్డి ఏజెన్సీ అమలు చేయడం లేదు. లక్ష భవనాల నుండి చెత్త సేకరిస్తున్న 90 మంది క్లాప్ ఆటో డ్రైవర్లు వస్తువులు ఉన్నా అధికారులు,.ప్రజాప్రతినిధులు స్పందించ లేదు. కర్నూలు, కోడుమూరు,పాణ్యం నియోజకవర్గాల పరిధిలో నివాస వ్యాపార వాణిజ్య భవనాల నుండి రోజు చెత్త సేకరిస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోగా ఇఎస్ఐ, పిఎఫ్ లాంటివి అమలు చేయడం లేదు. ఈవిషయంపై ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, నగర నాయకులు ఎస్ రమణ గౌడు, కె. శ్రీనివాసులు ప్రశ్నించారు. గురువారం పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బందం రెడ్డి ఏజెన్సీ కింద పని చేసే పారిశుధ్య కార్మికుల యోగ క్షేమాల గురించి తెలుసుకున్నారు. ఒక కార్మికుని ఇంటిని ఈమధ్య మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తొలగించినందువల్ల తమ కుటుంబ సభ్యులను బంధువుల దగ్గర వదిలేసి ఆ కార్మికుడు ఫుట్పాత్ పై కాలకృత్యాలు తీసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. కరెంటు బిల్లులు, ఇంటి బాడిగలు, స్కూలు ఫీజులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందురతో కుమిలి కషించి పోతున్నామని కార్మికులు తెలిపారు అన్నారు. ఒక కార్మికుడు అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకుని ఇఎస్ఐ లేనందువల్ల అప్పుల పాలయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకంగా ఒక్కో కార్మికుని ఆర్థిక ఇబ్బందులు వింటూ ఉంటే కంట నీరు వస్తుందని తెలిపారు. అనంతపూర్‌లో ఇలాగే రెడ్డి ఏజెన్సీ కింద పని చేసే ఒక కార్మికుడు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నారని తెలిసిందన్నారు. కర్నూలు కార్పొరేషన్ పరిధిలో పనిచేసే కార్మికులకు ఆర్థిక ఇబ్బందులతో జరగరానిది ఏదైనా జరుగుతే పాలకవర్గం, అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వెంటనే కార్మికులకు అందరికీ బకాయి పడ్డ వేతనాలన్నీ ఇప్పించి వారిని ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాలని కోరారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న ఇ.పుల్లారెడ్డి

# నేడు సిపిఎం కార్యకర్తల సమావేశం

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

ఇండియా కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ 3.5.2024 సాయంత్రం 6 గంటలకు పార్టీ ఓల్డ్ సిటీ కార్యాలయం హరికిషన్ సింగ్ సూర్జిత్ భవనం ముందు ఉన్న ఖాళీ స్థలంలో సిపిఎం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశామని సిపిఎం జిల్లా కార్యదర్శి, డి. గౌస్ దేశాయ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపిని, బిజెపి మిత్రులను ఓడించాలానే మన రాజకీయ విధానాన్ని వివరించేందుకు పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. బిజెపి మిత్రులైన టిడిపి, వైసిపి లను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను కర్నూలు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలలో విజయం సాధించేందుకు మన కార్యకర్తలు కషి చేయాలన్నారు. ఆ కృషిలో భాగంగా 3న సాయంత్రం 6.00 గంటలకు ఓల్డ్ సిటీ పార్టీ కార్యాలయం (గడియారం ఆసుపత్రి దగ్గర) హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్ ఆవరణంలో కర్నూలు నియోజకవర్గంలోనిపార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. పార్టీ సభ్యులు, కార్యకర్తలు, సానుభూతి పరులు సమావేశానికి హాజరు కావాలన్నారు. సమావేశానికి మన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ.గఫూర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర రెడ్డి , ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంటు అభ్యర్థి పిజి. రాంపుల్లయ్య యాదవ్, కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి షేక్ జిలాని బాషా హాజరావుతారన్నారు.

చెత్తకుప్పలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు రమణమూర్తి తదితరులు

# చెత్త దిబ్బలుగా మారిన కల్లూరు 33వ వార్డు

**సిపిఎం అభ్యర్థిని గెలిపిస్తే సుందరంగా మారుస్తాం**

**సిపిఎం నాయకుల విస్తృత ప్రచారం**

**ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్**

కర్నూలు కార్పొరేషన్ పరిధిలో 33వ వార్డు కల్లూరు ప్రాంతంలో సిపిఎం సీనియర్ నాయకులు రమణమూర్తి, గోవిందు ఆధ్వర్యంలో సిపిఎం పాణ్యం అభ్యర్థి గౌస్ దేశాయ్‌కి అమూల్యమైన ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా వారికి వీధులలో చెత్త దిబ్బలు తారసపడ్డాయి. ఎన్ని రోజుల నుంచి చెత్తవెత్తడం లేదని ప్రజలను అడగగా మూడు రోజుల నుంచి ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉందని ప్రజలు సిపిఎం బృందానికి తెలియజేశారు. ఎక్కడ వేసిన చెత్త అక్కడనే పేరుకుపోయి నందు వల్ల ప్రజలు దుర్వాసన భరించలేక నరకయాతన అనుభవి స్తున్నారన్నారు. కల్లూరులో అనేక ప్రాంతాలలో చెత్త ఎత్తకపోవడం వల్ల దోమలు పెరిగిపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని సిపిఎం ప్రచార బృందానికి తెలియజేశారు. ఒకవైపు వక్కెర , ఇంకోవైపు హంద్రీ ఉండడం వల్ల మురుగు నీరు చేరి దుర్వాసన వెదజల్లుతావుంటే ఇంకోవైపున కల్లూరు వీధులలో మురుగు కాలువలు శుభ్రం చేసే వారు లేక చెత్త ఎత్తుకుపోయే పారిశుధ్య కార్మికుల లేక కల్లూరులో ప్రజలు నానా యాతనలకు గురి అవుతున్నారు. ఒకవైపున వైసిపి ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను భారం కూడా వేసింది కానీ కల్లూరును శుభ్రంగా ఉంచడంలో కార్పొరేషన్ అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. చెత్త పన్ను కట్టకపోతే ఊర్లో చెత్తంతా తీసుకొచ్చి ఆ వీధిలో విసిరేసి కార్పొరేషన్ అధికారులు ప్రజల నుండి ముక్కు పిండి చెత్త పన్ను వసూలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు వచ్చిన వైసీపీ నాయకులు ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని తీర్చడంలో విస్మరించారని సిపిఎం నాయకులు విమర్శించారు. ప్రజా సమస్యలు పట్టని నాయకులు ఓట్లు అడగడానికి వస్తే వాళ్లను నిలదీయండని ప్రజలకు పిలుపునిచ్చారు. కల్లూరు ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి సిపిఎం అభ్యర్థిని శాసనసభకు పంపాలని అప్పుడే మన సమస్యల పరిష్కారం అవుతాయని ప్రజలకు తెలిపారు.

కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, మార్కెట్ యార్డ్ హమాలి నాయకులు వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల నాయకులు వెంకట రాముడు శ్రీనివాసులు, ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1

**Declaration about Criminal Cases**

As per judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court of India WP(civil).No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India and Anr.

Name of the Address of Candidate: K.VENKATESWARLU S/o.K.HANUMANTHAPPA Aged 62 years, resident of H.No.87-957-7. Telecom Nagar, Kallur (M), Kurnool District

Political Party : JAATHIA CHETHI VRUTHULA IKYA VEDIKA PARTY (JCIP)

Name of the Election : GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH

Name of the Constituency : 136 NANDIKOTKURU ASSEMBLY CONSTITUENCY

I, K.VENKATESWARLU a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

| (a) | (b) | (c) |
|---|---|---|
| FIR No. with name and address of Police Station concerned | Case No. with Name of the Court | Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section....... of IPC, etc.) |
| FIR 74/2018/2018 of III Police Station. Adoni | CC No.780/2019 of senior civil Judge Adoni | 498-A. 506 r/w 34 IPC. 3,4 DPA |
| D.V.C 3/2018 FIRST CLASS MAGISTRATE ADONI | 3/2018 of Judicila I Class Magistrate, Adoni | DVC 2005 |

Sd/- K.VENKATESWARLU
136 NANDIKOTKURU ASSEMBLY CONSTITUENCY

FORMAT C-1

**Declaration about Criminal Cases**

As per judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court of India WP(civil).No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India and Anr.

Name of the Address of Candidate: SHAIK JELANI BASHA S/o (Late) SHAIK HUSSAIN PEERAN, Aged 49 Years, resident of Flat.No.103-1, Laxmi Regency, Near Srinivasa Theater, Old Edgah, Kallur, Kurnool Town Kurnool District, A.P.

Political Party : INDIAN NATIONAL CONGRESS

Name of the Election : GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH

Name of the Constituency : 137-KURNOOL ASSEMBLY CONSTITUENCY.

I, SHAIK JELANI BASHA a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

| (a) | (b) | (c) |
|---|---|---|
| FIR No. with name and address of Police Station concerned | Case No. with Name of the Court | Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section....... of IPC, etc.) |
| FIR No.164/2021 of Kurnool IV Town PS, Knl | C.C No.205/2023 of Judicial I class Magistrate, Kurnool | 420,406,188 r/w 34 IPC |
| FIR No.167/2021 of Kurnool IV Town PS, Knl | CC No.4696/2022 of Judicial I class Magistrate, Kurnool | Sec.304-A IPC |
| FIR No.94/2024 of Kurnool IV Town PS, Knl | New case CC No. pending of Judicial I class Magistrate, Kurnool | Sec. 420,409, 467, 471, r/w 34 IPC |

Sd/- SHAIK JELANI BASHA
137-KURNOOL ASSEMBLY CONSTITUENCY.

## ఎమ్మిగనూరులో పోటా పోటీ

**మొదటి పేజీ తరువాయి..** వరసగా ఐదుసార్లు ఎమ్మిగనూరులో గెలిచారు. ఆయన గతంలో ఎన్‌టిఆర్, చంద్రబాబుల క్యాబినెట్‌లో పనిచేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గానికి 16 సార్లు ఎన్నికలు జరిగితే వైసిపి ఒక సారి, కాంగ్రెస్, కాంగ్రెస్ ఐ కలిసి ఎనిమిది సార్లు, టిడిపి ఆరు సార్లు, స్వతంత్ర పార్టీ ఒకసారి గెలిచారు. దామోదరం సంజీవయ్య, కోట్ల విజయభాస్కరరెడ్డి వంటి ప్రముఖులు ఇక్కడ నుంచే ప్రాతినిధ్యం వహించారు. దామోదరం సంజీవయ్య ఇక్కడ ఒకసారి, కోడుమూరు, కర్నూలులో ఒక్కొక్కసారి గెలిచారు. ఆయన మంత్రిగా , ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ఎఐసిసి అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు నిర్వహించిన ఘనత పొందారు. ఆయన భార్య కృష్ణవేణి ఎమ్మెల్సీగా, మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. సంజీవయ్య సోదరుడి కుమారుడు మునుస్వామి కోడుమూరు నుంచి మూడుసార్లు ఎన్నికయ్యారు. రాష్ట్ర మంత్రిగా కూడా పనిచేసారు. కోట్ల విజయభాస్కరరెడ్డి కూడా ఎమ్మిగనూరు, పాణ్యం, డోన్లలో నాలుగుసార్లు గెలిచారు. ఆయన ఆరుసార్లు లోకసభకు ఎన్నికైన నేతగా పేరొందారు. ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఎమ్మిగనూరులో పిఓ.సత్యనారాయణరాజు రెండుసార్లు గెలిచారు.

| సంవత్సరం | గెలుపొందిన అభ్యర్థి | ప్రత్యర్థి | మెజార్టీ |
|---|---|---|---|
| 2019 | కె.చెన్నకేశవరెడ్డి(వైసిపి) | బివి.జయనాగేశ్వరరెడ్డి(టిడిపి) | 25,610 |
| 2014 | బివి.జయనాగేశ్వరరెడ్డి(టిడిపి) | కె.జగన్మోహన్‌రెడ్డి(వైసిపి) | 14,361 |
| 2009 | కె.చెన్నకేశవరెడ్డి(కాంగ్రెస్) | బివి.మోహనరెడ్డి(టిడిపి) | 2,323 |
| 2004 | కె.చెన్నకేశవరెడ్డి(కాంగ్రెస్) | బివి.మోహనరెడ్డి(టిడిపి) | 18,373 |
| 1999 | బివి.మోహనరెడ్డి(టిడిపి) | కె.చెన్నకేశవరెడ్డి(కాంగ్రెస్) | 16,517 |
| 1994 | బివి.మోహనరెడ్డి(టిడిపి) | కె.చెన్నకేశవరెడ్డి(కాంగ్రెస్) | 7,373 |
| 1989 | బివి.మోహనరెడ్డి(టిడిపి) | ఎంఎస్.శివన్న(కాంగ్రెస్) | 4,464 |
| 1985 | బివి.మోహనరెడ్డి(టిడిపి) | దేవేంద్రగౌడ్(కాంగ్రెస్) | 28,907 |
| 1983(ఉ.ఎ) | బివి.మోహనరెడ్డి(టిడిపి) | హనుమంతరెడ్డి(కాంగ్రెస్) | 6,639 |
| 1983 | కె.విజయభాస్కర్‌రెడ్డి(కాంగ్రెస్) | అబ్దుల్ రజాక్(టిడిపి) | 11,536 |
| 1978 | హనుమంతరెడ్డి(కాం.ఐ) | రామచంద్రారెడ్డి(కాంగ్రెస్) | 12,007 |
| 1972 | పిఓ.సత్యనారాయణరాజు(కాం) | ఎంవై.సోమప్ప(ఎన్‌సిఓ) | 15,487 |
| 1967 | పిఓ.సత్యనారాయణరాజు(కాం) | వైసి.వీరభద్రగౌడ్(స్వతంత్ర) | 6,906 |
| 1962 | వైసి.వీరభద్రగౌడ్(స్వతంత్ర) | కెవి.రెడ్డి(కాంగ్రెస్) | 1,435 |
| 1955(ద్వి) | దామోదరం సంజీవయ్య(కాం) | రామచంద్రయ్య(సిపిఐ) | 22,757 |
| | కెవి.భాస్కరరెడ్డి(కాంగ్రెస్) | ఎన్‌ఎస్.రెడ్డి(పిఎస్‌పి) | 17,506 |

## ప్రశాంత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి..** ప్రచారాలకు సంబంధించి 1615 అనుమతులకు గాను 1228 పర్మిషన్లు చేశామన్నారు. 108 అనుమతులను వివిధ కారణాలవల్ల తిరస్కరించామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించి అత్యవసర సర్వీసులకు చెందిన 17 వేల మంది సిబ్బంది నుండి ఫార్మ్- 12డి దరఖాస్తుల స్వీకరించామని, ఇందుకు సంబంధించి అన్ని అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ నెల 5, 6, 7 తేదీలలో ఆళ్లగడ్డలో వైపిపీఎం గవర్నమెంట్ హైస్కూల్, నంద్యాలలో ఎస్పివిసిపి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, బనగానపల్లెలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నందికొట్కూరులో జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్, డోన్ లో జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లలో పోస్టల్ బ్యాలెట్‌ల కోసం ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు అదనపు బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని, శుక్రవారం నుండి కమీషన్ ఆఫ్ ఈవీఎంస్ పూర్తి చేసి సంబంధిత నియోజకవర్గాలకు చేరవేస్తామని వివరించారు. ఇందుకు సంబంధించి స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలకు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

**మొదటి పేజీ తరువాయి..** తెగుతాయని తప్పుడు ప్రచారం మోడీ చేస్తున్నారని, 75 ఏళ్లలో 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ హయాంలో ఎవరి మెడలో తాళిలు తెగాయని ప్రశ్నించారు. బిజెపి ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని పోరాటాలు చేశామని, ఈ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి వలన దేశానికి ప్రమాదం పొంచి ఉన్నందున కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా వేదిక ఏర్పడిందని అన్నారు. ఈ వేదిక ద్వారా కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆప్ తదితర పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయని తెలిపారు. అందులో భాగంగా నంద్యాల ఎంపీ అభ్యర్థిగా జె.లక్ష్మి నరసింహ యాదవ్, నంద్యాల అసెంబ్లీకి గోకుల్ కృష్ణా రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడ్డారన్నారు. సిపిఎం బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపించాలని, అప్పుడే ప్రజల సమస్యలపై వాణి వినపడుతుందని అన్నారు. ఎంపీ అభ్యర్థి జె. లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తనను, గోకుల్ కృష్ణా రెడ్డిలను గెలిపిస్తే నంద్యాల పట్టణం అభివృద్ధి తోపాటు, సాగు, తాగు నీటి కోసం అసెంబ్లీలో, పార్లమెంట్‌లో ప్రజల వాణి వినిపిస్తామన్నారు. అసెంబ్లీ అభ్యర్థి గోకుల్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ సండే ఎమ్మెల్యేని, ఎంపి పోచాను ఇంటికి పంపాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేల ఆస్తులు పెంచుకోవడం కోసమే ఆర్ఎఆర్ఎస్ భూములను నాశనం చేశారన్నారు. టీడీపీ, వైసీపీ అభ్యర్థులకు ఓటు వేస్తే అది బిజెపికి వేసినట్లేనని అన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ బిజెపి కూటమి అధికారంలోకి వస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చేస్తారన్నారు. రాజ్యాంగ హక్కులు హరించుక పోతాయాన్నారు. దేశంలో మహిళల హక్కులకు రక్షణ లేకుండా పోయిందాన్నారు. ఏపీలో గెలిచినోడు అధికారంలో, ఓడిపోయినోడు జైళ్లలో ఉంటాడు తప్ప అభివృద్ధి దృష్టి ఉండదని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవి అండర్ డ్రైనేజీ, వర్షాకాలంలో మునకకు గురయ్యే లోతట్టు ప్రాంతాల అభివృద్ధి గురించి, నీటి సమస్యను పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించి దేశ భవిష్యత్‌ను కాపాడాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, బండి ఆత్మకూరు మండల కార్యదర్శి రత్నమయ్య, నాయకులు రామచంద్రుడు, సిఐటియు జిల్లా నాయకులు బాలవెంకట్, భాస్కర్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దర్శనం లక్ష్మణ్, కేఎండి గౌస్, కోశాధికారి వెంకట లింగం, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాశక్తి - అవుకు**

అవుకు పట్టణంలోని కుమ్మరిదిడ్డి వీధికి చెందిన కోనేటి మునయ్య మరణించడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని బలిజ సంఘం గురువారం అందించారు. బలిజ సంఘంలో ఉన్న వ్యక్తులు మరణించిన పిదప ఆ యొక్క కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని తమ వంతు కర్తవ్యంగా అందించడం జరుగుతుందని బలిజ సంఘం ట్రెజరర్ జక్కా మధు తెలిపారు. మృతి చెందిన కోనేటి మునయ్య మతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించడంతో ఆ కుటుంబానికి బలిజ సంఘం ఆసరాగా తమ వంతు సహాయాన్ని అందించామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం సలహాదారులు శనగల వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ నెంబర్లు కళాధర్, మధు కృష్ణ, పోతుల శివప్రసాద్ పాల్గొన్నారు.

## బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి..** అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తయిన తర్వాత ప్రింటింగ్ చేస్తామన్నారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ ఏ నియోజకవర్గానివి పూర్తయ్యాయి, ప్రస్తుతం ఏ నియోజకవర్గానివి ప్రింట్ అవుతున్నాయి, వాటిని తర్వాత ఏ నియోజకవర్గానివి ప్రింట్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నాయనే వివరాలను ఎప్పటికప్పుడు కమ్యూనికేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవ తేజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కల్యాణి, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎల్.మోహన్ కుమార్ పాల్గొన్నారు.

**బ్యాలెట్ యూనిట్ల చెక్ అప్ పూర్తి కావాలి**

బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ చెకప్‌ను వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని బెల్ ఇంజనీర్లను జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఇవిఎం గోడౌన్‌కు చేరుకున్న బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ చెక్ నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి కర్నూలు పార్లమెంటు స్థానానికి 16 మంది కంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండవ బ్యాలెట్ యూనిట్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు కర్నూలు పార్లమెంటు స్థానాలకు అవసరమైన 1989 బ్యాలెట్ యూనిట్లు జిల్లాకు వచ్చాయన్నారు. జిల్లాకు వచ్చిన బ్యాలెట్ యూనిట్లను పనితీరును 12 మంది టీమ్ బెల్ ఇంజనీర్లు సమక్షంలో ఫస్ట్ లెవల్ చెక్ నిర్వహించి వాటిని స్కాన్ చేసి నియోజకవర్గాలకు పంపేందుకు ఫస్ట్ లెవల్ చెక్‌ను త్వరితగతిన పూర్తి చెయ్యాలని బెల్ ఇంజనీర్లను ఆమె ఆదేశించారు. ఇవిఎం నోడల్ అధికారి నాగరాజు నాయుడు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ, డిఎల్‌పిఒలు, బెల్ ఇంజనీర్లు,వైసిపి ప్రతినిధి కె.పుల్లారెడ్డి, బిజెపి ప్రతినిధి సాయిప్రదీప్ పాల్గొన్నారు.

## సీమను మోసం చేస్తున్న అన్ని రాజకీయ పార్టీలు : బొజ్జ

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ :** అన్ని రాజకీయ పార్టీలు రాయలసీమ సీమకు మోసం చేశాయని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథ రామిరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని అల్వాల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముచ్చుమర్రి, మల్యాల ఎత్తిపోతల పథకాలను పరిశీలించామని, సగం పంపులు నీరు వదులుతే, సగం పంపులు బంద్ చేస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమ ప్రాంతంలో అన్ని ప్రాజెక్టులు ఉన్నా నీరు అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.

## కష్టాలు తీరుస్తా... ఆదరించండి

**మొదటి పేజీ తరువాయి..** మారి ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వస్తుందన్నారు. తారకరామ్ నగర్ లో రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద లోతట్టుగా ఉండడంతో వర్షం వచ్చిన ప్రతి సారి వర్షపు నీరు ఆగి చిన్నపాటి చెరువును తలపిస్తోందని ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని అన్నారు. తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయిందన్నారు. కృష్ణానగర్‌లో కూడా తాగునీరు రోజు మార్చి రోజు వస్తున్నాయన్నారు. తాగునీటి కోసం ప్రజలు ఎదురుచూడాల్సి వస్తుందన్నారు. గతంలో సిపిఎం ఎమ్మెల్యే గఫూర్ హయాంలో నిర్మించిన సమ్మర్ స్టోరీస్ టాంకు నూతన ఓవర్ హెడ్ ట్యాంకుల వల్లే నేటికి నీరు అందుతుందన్నారు. ఏ ఒక్క కొత్త ట్యాంక్‌ను గాని పాలకులు ప్రభుత్వం ఇప్పటివరకు నిర్మించలేదన్నారు. పాలకుల నిర్లక్ష్యమే ప్రజల శాపంగా మారిందన్నారు. తాను ఎమ్మెల్యేగాగెలిస్తే నగరంలో ఎలాంటి నీటి కష్టాలు లేకుండా చర్యలు తీసుకుంటానన్నారు. మరోపక్క వృద్ధులు, వితంతువులు పింఛన్లను ఇళ్ల దగ్గరికి వచ్చి పంపిణీ చేయకపోవడం వల్ల నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. సుదూర ప్రాంతాల నుంచి బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ముసలి వాళ్లు ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. ఎలక్షన్ కమిషన్ పునరాలోచించి వృద్ధులకు మహిళలకు పెన్షన్లను ఇళ్ల వద్దకే వెళ్లి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకష్ణ, రాష్ట్ర నాయకులు జి.రామన్న, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.ఆనంద్ బాబు, వై.నగేష్, ప్రసాద్ శర్మ, నగర నాయకులు సాయిబాబా, యేసు, రాఘవేంద్ర, అబ్దుల్లా, లక్ష్మన్న, హుస్సేన్ పాల్గొన్నారు.


Format C-1

**Declaration about Criminal Cases**

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **Dara Shekhar**
D/No.1-140, Allur Village, Uyyalawada Mandal, Nandyala District, Andhra Pradesh-518134.

Name of Political Party: **Jaibhim Rao Bharat Party**
(Independent Candidates should write "Independent "here)

Name of Election: **General Elections to Assembly 2024**

Name of Constituency: **Allagadda Assembly Constituency**

I Dara Shekhar (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| SI. NO. | Name of Court | Case No & dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Junior Civil Judge Court Koilakunta. | C.C.150/2023, 23/02/2023. | pending | Sec 324, 506 IPC, Voluntarily causing hurt by dangerous weapons. |

**(B) Details about cases of convention for criminal offences**

| SI. NO. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punished imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | NIL | NIL | NIL |

**Sd/- Dara Sekhar**
Contesting Jaibhim Rao Bharat Party
134 Allagadda Assembly Constituency



**మహారాజశ్రీ ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో**

**I.P.No.9/2024**

పసుపుల క్రిష్ణయ్య. ...పిటిషనర్/Creditors

**VS**

1) చిట్యాల చంద్రశేఖర్ రెడ్డి తండ్రి ఆవుల రెడ్డి,
ఇంటి నెంబర్ 1-16-11/1, గరీబ్ నగర్,
ఆత్మకూరు మండలం అండ్ టౌన్.

2) వేముల వెంకటరావు తండ్రి వేముల నారాయణ
ఇంటి నెంబర్ 1-25-1, బ్రహ్మణంతపురం గ్రామం,
ఆత్మకూరు మండలం, నంద్యాల జిల్లా.

3) వడ్డెంపూడి గంగాధర్ తండ్రి వి.శ్రీనివాసులు,
బ్రహ్మణంతపురం గ్రామం, ఆత్మకూరు మండలం.

4) జేరపు చంద్రశేఖరుడు తండ్రి జేరపు వీరయ్య
ఆత్మకూరు గ్రామం & మండలం, నంద్యాల జిల్లా.

5) కుందూరు రామ్మోహన్ రెడ్డి,
తండ్రి కుందూరు శంకర్ రెడ్డి,
ఇంటి నెంబర్ 5-40/ఏ/1, పిన్నాపురం గ్రామం,
ఆత్మకూరు మండలం, నంద్యాల జిల్లా.

...రెస్పాండెంట్లు/ Debtors/Alieenees

**జనరల్ నోటీస్**

పై నెంబర్ పిటిషన్ లో 1వ రెస్పాండెంట్ 2వ రెస్పాండెంట్, 3వ రెస్పాండెంట్, 4వ రెస్పాండెంట్ మరియు 5వ రెస్పాండెంట్లకు తన ఆస్తిని అక్రమంగా విక్రయ దస్తావేజు చేసి పిటిషనరు వగైరాల న్యాయబద్ధమైన బాకీలను ఎగ్గొట్టుటకు ప్రయత్నించి నందున, ఇన్‌సాల్వెంట్‌గా డిక్లరే చేయమని పిటీషనరు కోరినందున ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న 10.05.2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని పైన తెలుపబడిన కోర్టు వారి ఎదుట హాజరై సంజాయిషి దాఖలు చేసుకోవలెను.

**(BY COURT ORDER)**

**వాయిదా తేది : 10.05.2024**

ఇట్లు
**కె.లక్ష్మి నారాయణ,**
BCom, BL,
అర్జీదారుపరం అడ్వకేటు,
ఆత్మకూరు, నంద్యాల జిల్లా.
సెల్ నెంబర్: 9440226537

మాట్లాడుతున్న సిద్ధార్థ రెడ్డి

## విద్య, వైద్యంకు పెద్ద పీట : వైసిపి

**ప్రజాశక్తి - కొత్తపల్లి :** వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజలకు అవసరమయ్యే విద్య, వైద్యంకు పెద్దపీట వేశామని నందికొట్కూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధారా సుధీర్, రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాగంపల్లి, కొక్కెరంచ, ఏదురుపాడు, జడ్డువారి పల్లి, గోకవరం, కొత్తపల్లి, వీరాపురం, గువ్వలకుంట్ల, బావాపురం, నందికుంట గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో రైతులకు అవసరమయ్యే ఎత్తిపోతల పథకాలను మరమ్మతులు చేయించి సాగునీరు అందిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే, నంద్యాల ఎంపీ వైసిపి అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, వైసీపీ యువ నాయకులు చంద్రమౌళి, జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రంగా, సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, మారెన్న, విజయ్ కుమార్, బోరెడ్డి సరస్వతి, ఎంపిటీసీ బాలరాజు, స్రవంతి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**ప్రజాశక్తి - రుద్రవరం :** మండలంలోని కోటకొండ గ్రామానికి చెందిన రైతు శివశంకర్(31) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై గురువారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. రైతు శివశంకర్ తన పంట పొలంలోని విద్యుత్ స్తంభాలు గత వారం రోజుల క్రితం గాలికి కింద పడ్డాయి. వాటిని సరి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి సాంబశివుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు.

## అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి - అవుకు :** అవుకు మండలంలోని ప్రజలకు వేసవికాలంలో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం భవనంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో మల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు తాగునీరు, సకాలంలో మందులను అందించటం, విద్యుత్కు అంతరాయం లేకుండా ప్రతినిత్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తగిన సూచనలు అందించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కరిముల్లా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉప్పలపాడు ప్రాథమిక వైద్యులు డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం మిగిలిన శాఖల అధికారులు వారి శాఖలపై జరిగిన పనుల వివరాలను సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో మండల అధికారులు, పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు

**ప్రజాశక్తి - పాములపాడు :** పాములపాడు మండలం భానుముక్కల టర్నింగ్ వద్ద పోలీసులు గురువారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణ్ యాదవ్, పాములపాడు ఎస్సై జి అశోక్‌లు వాహనాలను తనిఖీ చేసి వాహనదారులకు పలు సూచనలు చేశారు. అనుమతులు లేకుండా ఏ పార్టీ కండువాలు, జెండాలను వాహనాలలో ఉంచుకోకూడదన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఉల్లంఘిస్తే చట్టపరంగా కేసులు నమోదు అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో పాములపాడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపితోనే మహిళా సాధికారత : భూమా అఖిలప్రియ

**ప్రజాశక్తి - చాగలమర్రి**

మహిళా సాధికారిత టిడిపితోనే సాధ్యమని ఆళ్లగడ్డ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీమంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం పాత బస్టాండ్ కాలనీలోని అజీమ్ బ్రిలియంట్ హైస్కూల్ ఆవరణంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా ఆధ్వర్యంలో అక్కా చెల్లెమ్మల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పాల్గొని మాట్లాడారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 ఏళు నిండిన స్త్రీలకు నెలకు రూ.1500, పేద మహిళలకు మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్న వారందరికీ రూ.15 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ముస్లిం యువతుల పెళ్లికి దుల్హన్ పథకం కింద లక్ష రూపాయలు అందిస్తామన్నారు. ఆళ్లగడ్డలో ఆరు సంవత్సరాల పసి బాలికపై ఓ వైసీపీ నాయకుడు అత్యాచారానికి పాల్పడ్డారని విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, వార్డు మెంబర్ బిబి, టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, ఆలంసా గారి మౌలాలి, జట్టి నాగరాజు, గఫార్, వలి, రియాజ్, హనీఫ్, ఇర్షాద్, నరసింహారెడ్డి, టైలర్ ఖాదర్, నాగూర్, హుస్సేన్ పీరా ఇంతేయాజ్, మహమ్మద్, రఫీ, బ్రహ్మం, అబ్దుల్లా, కామిశెట్టి రమేష్, శంకర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అక్కా చెల్లెమ్మల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

# ఓటు హక్కును వినియోగించుకోవాలి : జెసి

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్, 139-నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ అధికారి రిటర్నింగ్ అధికారి టి. రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించామన్నారు. ఓటర్లందరూ ఈనెల 13న పెద్ద ఎత్తున పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2019 ఎన్నికల్లో నంద్యాల పట్టణంలో 70 శాతం మాత్రమే పోలింగ్ జరిగిందని, ఈ విడత ఎన్నికల్లో 85 నుండి 90 శాతం పోలింగ్ కావాలని సూచించారు. మద్యం, నగదు ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. 18-19 సంవత్సరాల మధ్య వయసున్న ఓటర్లుగా నమోదు చేసుకున్న వారందరూ పోలింగ్‌లో పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులతో ఓటర్ స్లిప్‌లు ఇంటింటికీ పంపిస్తామన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న అధికారులు ప్రజలందరి చేత ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, తహాశీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి

# టిడిపి విజయానికి కృషి చేయండి

**- ఆత్మీయ సమావేశంలో సిపి శ్రీనివాసరెడ్డి**

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ :** టిడిపి విజయానికి కృషి చేయాలని తాలూకా టిడిపి నాయకులు సిపి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని జి. జంబులదిన్నె గ్రామంలో మండల టిడిపి కన్వీనర్ బాచ్చాపురం శేఖర్ రెడ్డి కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, తాలుకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లు పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. తెదేపా విజయానికి కృషి చేయ్యాలన్నారు.

జి .జంబుల దిన్నె గ్రామంలో సమావేశానికి వెళ్తున్న వాసు

# కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని ఆళ్లగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ బాషా అన్నారు. మండలంలోని కోటకందుకూరు గ్రామంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ భాష ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే 9 గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ఆయన ఓటర్లకు వివరించారు. కక్ష రాజకీయాలకు స్వస్తి చెప్పి స్వేచ్ఛ రాజకీయాలను రూపుదిద్దుతామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధం మల్లేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెస్లీ, సిరివెళ్ల మండల అధ్యక్షులు లక్ష్మీ నరసింహుడు, శ్రీనివాసులు, సలీం, మాలి భాష, సత్తార్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న నాయకులు

FORMAT C-1

**Declaration about Criminal Cases**

As per judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court of India WP(civil).No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India and Anr.

Name of the Address of Candidate: **BARAGODLA HUSSAIN BASHA** S/o.B.Hussain Peera, H.No.4-3/H, SC Colony, Kotakandukuru Village, Allagadda Mandal, Nandyal District Andhra Pradesh, Pin code: 518543.

Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH**

Name of the Constituency : **134 ALLAGADDA ASSEMBLY CONSTITUENCY**

I, Baragodia Hussain Basha a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

10/176

| SI. NO. | Case NO. And d | Status of the | Section of the ...ned and brief ...cription of ...ffence(s). |
|---|---|---|---|
| 1. | SHO of Rural P. occu 01-1 no.158/ | Sessions Judge Court Tirupati. Summons pending. | ...9 IPC and Sec (2) (b) of AP Act 1967 and of A.P.Forest ...t and Transits Rule 1970 sec 3 of PDPP Act 1984. |
| 2. | 3) SHO of Rudravaram P.S. Date of occurrence 26-01-2022 FIR in No.17/2022 SC.No.133/2023. | Trial Pending in Asst Sessions Judge Court Allagadda. | u/s 147, 148, 324, 307, r/w 149 IPC. |
| 3. | SHO of Nandyal Taluka P.S. Date of occurrence 12-09-2015 FIR No.233/2015 in C.C.No.992/2015. | Case transfer to Red Sandal Vth Addl District and Sessions Judge Court Tirupati. Trial pending. | u/s 379 IPC Rule 3 of A.P.Red Sandal possession Rule 1989 and Rule 3 of A.P.Sandal wood and Red Sandal Transist rule 1976 and 20(1) © II, III of A.P.Forest Act 1967 and A.P.Forest Act Rule 29 II (B)-1967 |

Sd/- BARAGODLA HUSSAIN BASHA
134, ALLAGADDA CONSTITUENCY

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## 'మూడోసారి బుగ్గనను గెలిపించండి'

**ప్రజాశక్తి - బేతంచెర్ల :** డోన్ నియోజకవర్గం నుండి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ముచ్చటగా మూడోసారి గెలిపించి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడానికి అందరి సహకరించాలని ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసిపి యువ నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం బేతంచెర్ల మండలం పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం, ఎంబాయి, మండ్లవానిపల్లి, రుద్రవరం గ్రామాలలో సర్పంచులు గుమ్మగల రాజు, యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోచ బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బుగ్గన చంద్రారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వైస్ సర్పంచ్ సత్యం రెడ్డి, ఎంపీటీసీ శేషు, వైస్ ఎంపీపీ రంగస్వామి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మహబూబ్ బాషా, నూర్ అహ్మద్, మహమ్మద్ రఫీ, చిన్న బాబు, మాజి సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, కోడి వెంకటేశ్వర్లు, బంగారు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహానంది సమీపంలో చిరుత సంచారం

**- భయాందోళనలో ప్రజలు**

**ప్రజాశక్తి - మహానంది :** మహానంది దేవస్థానం సమీపంలో చిరుత పులి సంచారం ప్రజలను భయాందోళనలకు గురి చేస్తోంది. బుధవారం, గురువారం తెల్లవారుజాము సమయంలో మహానంది దేవస్థానంకి చెందిన గోశాల సమీపంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు దేవస్థానం సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమై వారు మహానంది అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. మహానంది డిఆర్ఓ హైమావతి, సిబ్బంది పులి సంచరించిన ప్రదేశానికి చేరుకొని, పులి సంచరించిన ఆనవాళ్లను గుర్తించారు. అడవి ప్రాంతంలో చిన్న చిన్న కుంటల్లో నీరు ఎండిపోవడంతో తాగునీటి కోసం నిత్యం అడవిని వదిలి జనవాసాల్లోకి వస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి పులులు జనావాసంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రామాపురంలో వ్యక్తిపై దాడి

**ప్రజాశక్తి - అవుకు :** అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో వ్యక్తిపై దాడి జరిగిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తుడుము కంబగిరిపై అదే గ్రామానికి చెందిన ఎద్దుగాల్ల పెద్ద కంబగిరి, ఎద్దుగాల్ల కళ్యాణి రామ్, ఎద్దుగాల్ల కాంత్‌లు కట్టెలతో దాడి చేయడంతో తలకు తీవ్ర గాయమయింది. ఈ విషయంపై స్థానిక ఎస్సై కిరణ్ బాబు ఫిర్యాదు మేరకు నమోదు చేశారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## వైసిపిని వీడి జనసేనలో చేరిక

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ :** ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు నాగరాజు, పవన్ కళ్యాణ్, సుంకయ్య, సురేష్ మోహన్, ఓబన్న, ఉదయ్ కుమార్‌లతో పాటు 20 కుటుంబాలు గురువారం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ తాలుకా ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఆళ్లగడ్డ తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డిలు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అభ్యర్థి అఖిలప్రియ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇరిగెల సుధాకర్ రెడ్డి, డాలు రత్నమయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఇరిగెల ఆధ్వర్యంలో జనసేనలో చేరిన దృశ్యం

## ఆటో నగర్‌కు 32 ఎకరాలు ఇచ్చిన ఘనత బాబుకే దక్కుతుంది

**- రుణం తీర్చు కుంటాం : ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్**

**-ఆటోనగర్ సమస్యలు పరిష్కరిస్తా : టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

ఇండియా చరిత్రలో నంద్యాల ఆటో నగర్‌కు ప్రభుత్వ స్థలం 32 ఎకరాలు ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఆటో నగర్ అసోసియేషన్ నాయకులు జాకీర్ పేర్కొన్నారు. ఆటోనగర్ అసోసియేషన్ నాయకులు పెద్ద సంఖ్యలో నంద్యాల టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది తులసిరెడ్డి సమక్షంలో పార్టీలో గురువారం చేరారు. జాకీర్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా బాబును, నంద్యాల ఎమ్మెల్యేగా ఫరూక్‌ను, ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఆటోనగర్ వాసులు పట్టణంలో వున్న సమయంలో ఎన్నో ఇబ్బందులు పడేవారన్నారు. వారి

టిడిపిలో చేరిన ఆటోనగర్ యూనియన్ అధ్యక్షుడు జాకీర్ తదితరులు

సమస్యలు దృష్టిలో పెట్టుకొని 1996లో బాబు దృష్టికి తీసుకెళ్లడంతో వారికి స్థలాలు కేటాయించారన్నారు. 2004 నుంచి అధికారం చేపట్టిన వారు ఆటో నగర్ సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఆటోనగర్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారం వచ్చిన వెంటనే చంద్రబాబు ఆటోనగర్ గా నామకరణం చేస్తానని అన్నారు. తులసిరెడ్డి, ఫిరోజ్ మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఆటోనగర్ వాసులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు వసతులు కరువు : వ్యకాసం

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్**

జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు పని ప్రదేశంలో సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, జిల్లా సహా కార్యదర్శి పక్కిరి సాహెబ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు టి గోపాలకృష్ణ అన్నారు. ఇండియా వేదిక కాంగ్రెస్ అభ్యర్థి తోగూరు ఆర్థర్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని బ్రాహ్మణకొట్కూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉపాధి కూలీలను కలిసి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు తప్పక అమలు చేస్తుందన్నారు. ఉపాధి వేతనం రూ.400, కనీస భృతి ప్రకటిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే భవిష్యత్తుకు పునాది వేసిన వాళ్ళమవుతా

మాట్లాడుతున్న నాయకులు

మన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలని, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో షేక్షావలి, మౌలాలి, దస్తగిరి, గోవర్ధన్, మౌలాబి, వెంకటేశ్వరమ్మ, లక్ష్మీదేవి, శాలిబి, కరిమ, నసీముని తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే గ్రామాల అభివృద్ధి : మాండ్ర

**ప్రజాశక్తి - మిడుతూరు**

టిడిపితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పార్టీ నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండమ్మ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జలకనూరు, రోల్లపాడు, తలమూడిపి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అలగనూరు రిజర్వాయరులో వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి నీరు లేక, పంటలకు నీళ్లు లేక రైతాంగం ఎంతో నష్టపోయిందన్నారు. తలముడిపి, రోళ్లపాడు గ్రామాల్లోని మత్స్యకారులు ఉపాధి కోల్పోయారని అన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికలలో టిడిపి అభ్యర్థి గిత్త జయసూర్యకు ఒక ఓటు, నంద్యాల ఎంపీ అభ్యర్థి

మాట్లాడుతున్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ రెడ్డి

శబరికు ఒక ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుండం నాగేశ్వరెడ్డి, సామి రెడ్డి, కార్పొరేటర్ జాకీర్ బాష, కలీం, గోకారి, రవి, సర్వత్వం రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలే లక్ష్యం : ఎస్‌పి

**ప్రజాశక్తి - పాణ్యం**

నంద్యాల జిల్లాలో ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా అన్ని చర్యలు చేపడుతున్నామని ఎస్‌పి రఘువీర్ రెడ్డి తెలిపారు. గురువారం తమ్మరాజు పల్లె చెక్పోస్ట్‌ను ఎస్‌పి ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఇన్స్పెక్టర్ నల్లప్ప, కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బటన్ నొక్కితే బతుకు బాగుపడదు : ఏరాసు ప్రతాప్ రెడ్డి

**ప్రజాశక్తి - వెలుగోడు**

బటన్ నొక్కితే ప్రజల బతుకు బాగుపడదని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పించితే ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూరుతుందని మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం వెలుగోడు పట్టణంలోని గండిపేట కాలనీలో టిడిపి తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం పప్పు, ఉప్పు వంటి నిత్యవసరాల వస్తువులపైన ధరలను పెంచుతూ ప్రజలపై పెను భారం మోపిందని అన్నారు. భూముల (పాస్) బుక్కులతో పాటు ప్రతి పథకంలో ఫోటో వేసుకోవాలన్న పిచ్చి జగన్ మెహన్ రెడ్డికి ఎక్కువైందని అన్నారు. ఇక (మద్యం) మందు తయారు చేసి, అమ్మి కొన్ని కోట్ల రూపాయలను గడిస్తున్నారని అన్నారు. బాబు సూపర్-6 పథకాలలో ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్

మాట్లాడుతున్న మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి

రెడ్డి, ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరికి ప్రజలు రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాఘవ రెడ్డి, మండ్ల శంకర్ రెడ్డి, సిద్ధిఖ్ అహమ్మద్ అడ్వకేట్, జనసేన షాలు బాషా, దూపం అభిమన్యుడు, మోమిన్ రసూల్, ఖలీల్ ఖాన్, హిదాయత్ అలి ఖాన్, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## గడివేములలో వైసిపి విస్తృత ప్రచారం

**ప్రజాశక్తి - గడివేముల**

గడివేముల మండల కేంద్రంలో వైసీపీ నాయకులు మధుసూదన్ గుప్తా, దేశం సంజీవరెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, మైనారిటీ నాయకుడు హోటల్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వైసిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, కాటసాని రాంభూపాల్ రెడ్డిని ఎమ్మెల్యేగా, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో గృహ సారధి నబి రసూల్, వెంకటరత్నం, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 68 మద్యం బాటిళ్ళు స్వాధీనం

**ప్రజాశక్తి - బనగానపల్లె**

మండలంలోని నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో 68 మద్యం క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఇద్దరినీ అదుపులోనికి తీసుకున్నట్లు నందివర్గం ఎస్సై తిరుపాల్ తెలిపారు .గురువారం నందివర్గం సమీపంలో మోటార్ సైకిల్‌పై ఆంధ్ర మద్యం బాటిళ్ళను తీసుకువెళ్తున్న నవీన్, సురేష్ కుమార్‌లను అదుపులోనికి తీసుకొని మోటార్ సైకిల్‌ను సీజ్ చేసి వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## 26 మందిపై బైండోవర్ కేసులు నమోదు : ఎస్ఐ

**ప్రజాశక్తి - ప్యాపిలి**

మండలంలోని పెద్ద పూదేళ్ల గ్రామంలో బుధవారం జరిగిన అల్లర్ల కేసులో 31 మంది పై కేసు రిజిస్టర్ చేయగా 26 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి గురువారం పేర్కొన్నారు. టిడిపి ప్రసాద్ రెడ్డి అనుచరులపై 10 మందిపై, తలారి మహేష్ అనుచరులు 19 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## వైసిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి : గంగుల సారిక

**ప్రజాశక్తి - రుద్రవరం :** ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని గంగుల సారిక, ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకుడు పుటాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గరువారం రుద్రవరం మండలంలో వైసీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. వైసిపి ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, గ్రామ సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి, పాణ్యం నాగేష్, పాణ్యం చంద్ర, శూలం ప్రభాకర్, మాజీ సర్పంచు జయరాముడు, సుబ్బారావు,బాలయ్య, ప్రసన్న, రహీం, అనుసర్, నజీర్, రాజా , ఫోజు భాష, చెన్నయ్య వైస్ ప్రెసిడెంట్ బాల, లక్ష్మీనారాయణ, పెద్ద ఈశ్వరయ్య, వెంకటస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

# టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

**ప్రజాశక్తి - బనగానపల్లె**

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సంజామల మండలం కానాల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో గురువారం చేరారు. టిడిపిలో చేరిన కానాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధి దస్తగిరి రెడ్డి, సిద్ధి హుస్సేన్ రెడ్డి, మద్దూరు వీరశేఖర్ రెడ్డి, సాగర్ బాబు, రాశిగాళ్ళ పెద్ద రాయుడు, ఘణ మద్దిలేటి, మారిగాళ్ళ ఈశ్వరయ్య, అవుకు దాదా, హుస్సేనయ్య, పెద్ద టిసి, మహానంది గారి మధుల ఆధ్వర్యంలో 60 కుటుంబాల వారికి బిసి జనార్దన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే సంజామల మండలం ఆకుమళ్ల గ్రామానికి చెందిన వైసీపీ మైనారిటీ నేతలు హాజీ వలి, హుస్సేన్ వలిలు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడబో తుందని, అందరం కలిసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. టిడిపిలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

**చెరువుపల్లి వైసిపి నాయకులు టిడిపిలోకి :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ జనార్దన్ రెడ్డికి మద్దతుగా బీసీ ఇందిరా రెడ్డి సమక్షంలో మండలంలోని చెరువుపల్లి గ్రామ వైసిపి నాయకులు చంద్ర మద్దిలేటి, కతే భాషా, వెంగన్న గారి చిన్నోడు, అలి హుస్సేన్, జిక్కా గారి శేఖర్, జనార్ధన్ చాకలి, మధుమోహన్ అరువ, నడిపి కొలాయి, చిన్న కొళాయి, బాల సుబ్బిచుక్క, నాగశేషుడు చుక్క తదితర 10 కుటుంబాలు టీడీపీలో చేరారు. వీరికి బీసీ ఇందిరారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే జంబులదిన్నె గ్రామానికి చెందిన నాగ మద్దిలేటి, చంద్రకుమార్, శ్రీకాంత్, చంద్రుడు, బాల వెంకటేశులు, జనార్ధన్, మహేంద్ర, పరశు రాముడులు వైసీపీని వీడి బీసీ ఇందిరా రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు.

**కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల, బనగానపల్లె మండలాల వైసిపి నాయకులు చేరిక :** పట్టణంలోని కాటసాని చంద్రశేఖర్ రెడ్డి కార్యాలయంలో కోవెలకుంట్ల మండలం భీమునిపాడు, కొలిమిగుండ్ల మండలం కల్వటాల, బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు బొందల బాల నాగన్న, స్వామి దాసు, ఓబులేసు, శివుడు, ఆది నారాయణ, వెంకట రమణ, రాజేంద్ర, సురేంద్ర, హరి కృష్ణ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరికి కాటసాని చంద్రశేఖర్ రెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.

మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

# చంద్రబాబును ప్రజలు నమ్మరు

- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

రాష్ట్ర ప్రజలను అనేకసార్లు మోసం చేస్తూ, మభ్యపెడుతూ బూటకాలు, నాటకాలు ఆడుతూ సొంత బంధువులను వంచన చేసి వెన్నుపోటు పొడిచిన నారా చంద్రబాబును ఎవరూ నమ్మరని నంద్యాల వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విమర్శించారు. గురువారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో కౌన్సిలర్ తెలుగు కృష్ణమోహన్, మాజీ కౌన్సిలర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఏపీపీఎస్సీ మాజీ సభ్యులు డాక్టర్ నౌమాన్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, జెసిఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

**22వ వార్డులో :** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని రైతునగర్లో, 22వ వార్డులో వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగిని రవిసింగారెడ్డి రెడ్డి, ధరణిరెడ్డి, బాచం హరిత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. అలాగే నంద్యాల మండలం పుసులూరు గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి సోదరి శిల్పా రెడ్డి ప్రచారం నిర్వహించారు. మరోమారు ఎమ్మెల్యేగా అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ప్రచారం నిర్వహిస్తున్న సతీమణి నాగిని రెడ్డి

## టిడిపిలోకి 50 కుటుంబాలు

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

మండలంలోని పెసలదిన్నె గ్రామానికి చెందిన వైసిపికి చెందిన యువత టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. గురువారం యువత నతానియేల్, యువరాజు, దస్తగిరి, పెద్దయ్య, అబ్రహాం, నాగరాజు, వీరేష్, శివ, ఎల్లప్ప, మహేష్, కృష్ణ, వెంకటేష్, రామాంజినేయులు, రాజు, 50 మంది యువకులు టిడిపి పెసలదిన్నె కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారికి బీవీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. **నందవరం**లోని కీర్తిశేషులు, మాజీ ఎంపిపి నరసింహారెడ్డి కుమారుడు రైస్ మిల్ నారాయణరెడ్డి స్వగృహంలో టిడిపి సీనియర్ నాయకులు సోమల గూడూరు పార్థసారథి రెడ్డితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో బీవీ.జయ నాగేశ్వరరెడ్డికి మెజార్టీ తీసుకొచ్చేందుకు పని చేస్తున్నామన్నారు. టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, మాధవ్ రావు దేశాయ్, రఘుమూర్తి, రామ లింగారెడ్డి, మహబూబా బాషా, భార్గవ్ పాల్గొన్నారు.

నందవరంలో బీవీతో చర్చిస్తున్న నాయకులు

# కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - బనగానపల్లె**

వైసిపి పాలనలో పార్టీలకు, కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల అందించినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పట్టణంలోని ఖాజివాడా, నాయి బ్రాహ్మణ కాలనీ, బోయ పేట కాలనీలలో ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎవరి రాజకీయ ప్రమేయం లేకుండా అందించాలంటే వైసీపీని మరోసారి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

# బాబు మేనిఫెస్టోను నమ్మొద్దు

- వైసిపి ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

**ప్రజాశక్తి- దేవనకొండ**

టిడిపి అధ్యక్షులు చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను నమ్మొద్దని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైసిపిని గెలిపించుకోవాలని వైసిపి నాయకులు కోరారు. గురువారం మండలంలోని బంటుపల్లి, చెల్లెల చెలిమెల, బండపల్లి, బేతపల్లి, పి.కోటకొండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పి.కోటకొండలో బైకులతో, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తెర్నేకల్ సురేంద్ర రెడ్డి, వైసిపి నాయకులు కోట్ల హరిచక్రపాణి రెడ్డి ప్రచార రథంపై మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి ఐదేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రాన్ని ముందుకు నడిపించిందని తెలిపారు. టిడిపికి ఓటు వేస్తే వినాశనం తప్పదని చెప్పారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి సోదరుడు వెంకటేష్, జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, నాయకులు మోహన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, లుముంబా, దివాకర్ నాయుడు, మద్దిలేటి నాయుడు, ప్రేమ్ నాథ్ రెడ్డి, రాజారెడ్డి, హనుమంతు రెడ్డి, లక్ష్మణ స్వామి, రంగడు, నీలకంఠేశ్వర, పెద్ద లింగన్న, రామచంద్ర, కెవి.నర్సి పాల్గొన్నారు.

ప్రచార రథంపై మాట్లాడుతున్న విరుపాక్షి

# ప్రజాసేవ కోసమే రాజకీయాల్లో ఉన్నా: టిజి భరత్

- వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

ప్రజాసేవ కోసమే తాను రాజకీయాల్లో ఉన్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ తెలిపారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో 46వ వార్డుకు చెందిన వైసిపి నేతలు రామరాజు, సులేమాన్, నాగరాజు, అంజి, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం విద్యా నగర్‌కు చెందిన కిరణ్, అనంతమ్మ, అజయ్, మాధవిలు లలితమ్మ, రాజేష్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. టిజి భరత్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీలో చేరిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. కులం, మతం పక్కనపెట్టి కర్నూలు ప్రజల సేవలో తామున్నామన్నారు. 40 ఏళ్లుగా కర్నూల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. తన తండ్రిలాగే తాను కూడా కర్నూల్ ప్రజలకు మంచి చేస్తానన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని 6 గ్యారెంటీలు తీసుకొచ్చానన్నారు. తాను గెలిచి తమ ప్రభుత్వం వచ్చాక ఈ 6 గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తానని చెప్పారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే తన పనితీరు ఏంటో ప్రజలందరికీ తెలుస్తుందన్నారు. ప్రజలందరూ టిడిపి సైకిల్ గుర్తుకు ఓటు వేసేలా నాయకులు, కార్యకర్తలు చైతన్యం తీసుకురావాలని కోరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు నగరం సమస్యలతో కొట్టుమిట్టాడుతోందన్నారు. టిజి భరత్‌ను గెలిపిస్తే ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. 6 గ్యారెంటీలు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓటు కూడా వేయొద్దంటున్న గొప్ప నాయకుడు టిజి భరత్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

టిజి.భరత్ సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

# పార్థసారధిని నమ్మొద్దు

- కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్

**ప్రజాశక్తి - ఆదోని**

రాజకీయ లబ్ధి కోసం బీసీ జపం చేస్తూ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్న బిజెపి అభ్యర్థి డాక్టర్ పార్థసారధిని నమ్మవద్దని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్ తెలిపారు. గురువారం పట్టణంలోని హవన్నపేట, చిన్న మార్కెట్, దుల్హన్ మజీద్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన హామీలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్థసారధి గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓటమిపాలై కనుమరుగయ్యారని, ఏనాడూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కేంద్రంలో ఇండియా వేదిక అధికారంలోకి రావాలన్నారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు ఉమ్మి యూసుఫ్, సిపిఎం పట్టణ కమిటీ నాయకులు పిఎస్.గోపాల్, తిప్పన్న ఉన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న రమేష్ యాదవ్

## పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబాటు

- జెబిపి అభ్యర్థి షేక్షావలీ

**ప్రజాశక్తి - ఆలూరు**

ప్రభుత్వాలు, పాలకుల నిర్లక్ష్యంతో ఆలూరు నియోజకవర్గం వెనుకబాటుకు గురైందని జై భారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రొఫెసర్ షేక్షావలీ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వాలు, పాలకుల స్వార్థ ప్రయోజనాలతో నియోజకవర్గంలో ఇప్పటికీ 10 రోజులకోసారి తాగునీరు సరఫరా అవుతున్నాయని తెలిపారు. దేవనకొండ మండలంలో గ్రామాలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, డోన్, కోడుమూరు నియోజకవర్గంలో ఉన్న గ్రామాలను స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం 50 కిలోమీటరు ఉన్న ఆలూరులో కలపడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. జెబిపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు టార్చి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఆలూరులో ప్రచారం నిర్వహిస్తున్న షేక్షావలీ

# టిడిపి వాగ్దానాలను ప్రజలు నమ్మడం లేదు : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - బండి ఆత్మకూర్**

తెలుగుదేశం పార్టీ ఎన్నికల సందర్భంగా ఇస్తున్న వాగ్దానాలను రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రజలను మోసం చేసేందుకే సాధ్యంగాని హామీలను ఇస్తుందన్నారు. గురువారం మండలంలోని పార్లపల్లి, కాకునూరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు పరచక రైతులను, డ్వాక్రా మహిళలను మోసం చేశారని ఆరోపించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికలలో వైసిపికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసిపి యువ నాయకులు మన్నే కుమార్, జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ చింతమాని లాల్ స్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా శిల్పా చక్రపాణి రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డికి రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డ శేషారెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, నాయకులు కైప శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి మక్బూల్, సర్పంచ్ షబ్బీర్ అహ్మద్, ఉప సర్పంచ్ రామ లింగేశ్వర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సర్పంచ్ నర్ల మహేశ్వర్ రెడ్డి, నల్ల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ జక్కం శివారెడ్డి, సుబ్బయ్య యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎ.కోడూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

# టిడిపిని గెలిపించుకుందాం

- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బిటి.నాయుడు

**ప్రజాశక్తి - ఆలూరు**

రాష్ట్రంలో, నియోజకవర్గంలో టిడిపిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా ఎన్నికల అబ్జర్వర్ బిటి.నాయుడు తెలిపారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సైకో ముఖ్యమంత్రి బారి నుంచి రాష్ట్ర ప్రజలను కాపాడుకోవాలంటే ఈ 10 రోజులు కార్యకర్తలు కష్టపడి ప్రతి ఇంటికీ మేనిఫెస్టో అందించి పథకాలను వివరించాలని తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సాగు, తాగు నీటి ప్రాజెక్టులను చంద్రబాబు పూర్తి చేస్తారని చెప్పారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ 2014లో తక్కువ మెజార్టీతో ఓడినా నియోజక అభివృద్ధికి కృషి చేశారన్నారు. గౌడ్ తండ్రి ముద్ద బసవన్న గౌడ్ నుంచి ఈ కుటుంబం టిడిపి వెంటే ఉందని తెలిపారు. సోదరుడు కుమార్ గౌడ్‌ను ప్రమాదంలో పోగొట్టుకున్నా, ఆర్థిక ఇబ్బందులు పడినా టిడిపి నాయకులు, కార్యకర్తల అండతో మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు, ఆలూరులో వీరభద్ర గౌడ్ అధికారం చెబట్టబోతున్నారని తెలిపారు. వీరభద్ర గౌడ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్, మండల కన్వీనర్ అశోక్, నాయకులు ప్రసాద్, నరసప్ప, నారాయణ, చంద్రశేఖర్, తిమ్మారెడ్డి, బెంగళూర్ కిషోర్, నాగరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

# కూటమి గెలిస్తేనే భవిష్యత్తు : రాఘవేంద్ర రెడ్డి

**ప్రజాశక్తి - కోసిగి**

రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి గెలిస్తేనే భవిష్యత్తు సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని దొడ్డి బెళగల్, చింతకుంట, పల్లెపాడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువతకు, రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలను తెలుసుకుని టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పల్లెపాడు గ్రామంలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 5 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వారికి రాఘవేంద్ర రెడ్డి, మంత్రాలయం ఎన్నికల అబ్జర్వర్ దేవల మురళీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి సీనియర్ నాయకులు మత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, అరవిలి వీరేష్, జనసేన హనుమేష్, మధు, టిడిపి నాయకులు సాతనూరు కోసిగయ్య, పువ్వులు తిక్కయ్య, సొట్టయ్య, చింతలగేని నర్సిరెడ్డి, పోతుల వీరారెడ్డి, పల్లెపాడు శంకరయ్య, వీరేష్, పూల శేఖర్ పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న రాఘవేంద్ర రెడ్డి

# రామయ్య బీసీ నాయకుడు కాదా..?

- ప్రజల ఆశీస్సులతో మళ్లీ గెలుస్తాను
- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి

**ప్రజాశక్తి - మంత్రాలయం**

బీసీల జపం చేస్తున్న టిడిపి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డికి నాడు బీసీ నాయకుడు కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దళవాయి రామయ్యకు మద్దతు ఇవ్వకుండా పిఆర్‌పి నుంచి తండ్రి రామిరెడ్డి పోటీ చేసి ఓటమి పాలయిన విషయం మర్చిపోయారా.., అప్పుడు వాల్మీకి సోదరుడు దళవాయి రామయ్య బీసీ కాదా అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి ప్రశ్నించారు. గురువారం మండలంలోని పరమాన్ దొడ్డి తండా, మాలపల్లి, సౌలహల్లి, సుంకేశ్వరి, రచ్చుమర్రి, చెట్నిహల్లి, సూగూరు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2014-19లో టిడిపి హయాంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వంలో కెడిసిసి చైర్మన్‌గా రామిరెడ్డికి అవకాశం ఇచ్చి కీర్తి పెంచారని తెలిపారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు జగన్మోహన్ రెడ్డి నవరత్నాల ముందు ఏమీ పని చేయవని చెప్పారు. తాగు నీటి కోసం బోర్లు వేయించామని, పాఠశాల రూపురేఖలు మార్చి మంచి విద్యను అందించామని తెలిపారు. ఇటీవల కోసిగి సభలో చంద్రబాబు నాయుడు తమ కుటుంబం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారని, నియోజకవర్గం బాలనాగిరెడ్డి అబ్బసొత్తా అని విమర్శించారని తెలిపారు. 'నా అబ్బ సొత్తే. మరి టిడిపి నీ అబ్బ సత్తా' అని ప్రశ్నించారు. ప్రజల ఆశీస్సులతో నాలుగోసారి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, గురురాజరావు, సత్యనారాయణ, లక్ష్మిరెడ్డి, ముక్కరన్న, రోగప్ప, మాజీ ఎంపిటిసి రాజు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న బాలనాగిరెడ్డి

# బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

- బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ప్రజాశక్తి - మహానంది**

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. గురువారం మహానంది పుణ్యక్షేత్రంలోని స్వామివార్లను వారు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం వారికి వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మహానంది గ్రామంలోని పార్వతీపురం, ఈశ్వర్ నగర్ కాలనీలతోపాటు మండలంలోని మహానంది, శ్రీనగరం, అల్లినగరం, నందిపల్లె, తమ్మడపల్లె, బుక్కాపురం, బొల్లవరం గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశశ్విణి, మండల అధ్యక్షుడు మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో విస్తృత ప్రచారంలో పాల్గొన్న నంద్యాల ఎంపీ అభ్యర్థి, శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి

# వైసిపితోనే సంక్షేమం, అభివృద్ధి

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

వైసిపితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. గురువారం మండలంలోని కందనాతి, కడివెళ్ల గ్రామాల్లో బుట్టా రేణుక, వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపిని గెలిపిస్తే అభివృద్ధికి కృషి చేస్తామని, రోడ్లు, డ్రెయినేజీలు, నీటి సమస్యలను జగన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర వీర శైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్ర గౌడ్, మండల అధ్యక్షులు బిఆర్.బసిరెడ్డి, సోగనూరు భీమిరెడ్డి, ఎంపిపి కేశన్న పాల్గొన్నారు.

**వైసిపిలో 2 వేల మంది**

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ సమక్షంలో సుమారు 2 వేల మంది వైసిపిలో చేరారు. గోనెగండ్ల వైస్ ఎంపిపి మురళీ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి మండల కన్వీనర్ సుధ నాయుడు, ఓబులేసు, దస్తగిరి, టిడిపి మాజీ ఎంపిటిసి టి.కృష్ణమూర్తి నాయుడు, గోనెగండ్ల మండల వాల్మీకి, హమాలీ యూనియన్ సంఘం నాయకులు రంగస్వామి, రవి, మునిస్వామి, వెంకటేష్, బీసీ కాలనీ మహిళా నాయకులతోపాటు సుమారు 600 మంది, పెద్దమర్రివీడు బి.రామకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి, జనసేన నాయకులు సాములు, సురేష్, మద్దిలేటి, లింగమయ్యతోపాటు సుమారు 200 మంది, నందవరం మండలం కనకవీడు పేట, పేట శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు రాఘవరెడ్డి, రంగారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు లింగన్న, కళ్లు వీరేష్, డ్రైవర్ రామప్ప, బోయ గురు, తిమ్మప్ప, లోకేష్, బోయ పరమేష్, కురువ రాముడు, మేకల తాయప్ప, బోయ కృష్ణతోపాటు సుమారు 100 మంది, ఎమ్మినూరు పట్టణంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ చేనేత రాష్ట్ర కార్యదర్శి మాది గుండు శివ, బిజెపి బండా రవికుమార్, జనసేన నాయకులు బాష, అబ్దుల్, చంద్ర, రాముడు, శివ, బిజెపి నాయకులు సూరి, హనుమంతు, శీను, జయరాం, పకీరప్ప, గడియ శేఖర్‌తోపాటు సుమారు 400 మంది, గోనెగండ్ల మండలం టైలర్ అసోసియేషన్ నుంచి సుమారు 200 మంది, వివిధ గ్రామాల నుంచి 500 మంది వైసిపిలో చేరారు. వారికి కండువాలు కప్పి బుట్టా రేణుక వైసిపిలోకి ఆహ్వానించారు. గోనెగండ్ల మండలం మన్సూర్, భాస్కర్ రెడ్డి, బందే నవాజ్, రాఘవేంద్ర నాయుడు, కనకవీడు పేట నాయకులు డీలర్ ఈరన్న, రామిరెడ్డి, కురువ చిన్న లక్ష్మప్ప, వీరన్న, కోసిగి ఈరన్న, వడ్డే హనుమంతు, బోయ నల్లన పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 17వ వార్డులో వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని బుట్టా రేణుక కోడలు బుట్టా సాహితీ ప్రచారం నిర్వహించారు.

ప్రచారంలో మాట్లాడుతున్న బుట్టా రేణుక

## ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత దాచూరి - యుటిఎఫ్

**ప్రజాశక్తి - గోనెగండ్ల**

రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించి ఉపాధ్యాయ లోకానికి దిక్సూచిలా నిలిచిన గొప్ప వ్యక్తి దాచూరి రామిరెడ్డి అని యుటిఎఫ్ నాయకులు తెలిపారు. గురువారం గోనెగండ్లలో దాచూరి రామిరెడ్డి 8వ వర్థంతి నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి చంద్రపాల్, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, రాముడు, లింగన్న, రామన్, జిక్రియా, మునిస్వామి, శివరాముడు పాల్గొన్నారు.

---

**Annexure-27**
**FORMAT C-1**
**Declaration about Criminal Cases**

(As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **AKHILA PRIYA BHUMA,**
**H.No. 8-1-65, TB Road, Allagadda, Nandyal Dist.**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

*(Independent candidates should write "Independent "here)*

Name of the Election : **A.P. Assembly General Elections - 2024**

Name of the Constituency : **134 - Allagadda Assembly Constituency**

**I, BHUMA AKHILA PRIYA (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

**(A)Pending criminal cases**

| Sl.No. | Name of Court | Case No. And dated | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Trial will be commenced before JFCM Court, Allagadda | 1) Crime No. 33/2024 of Sirvella Police Station, Sirvella Dated:1st week of April-2024 | No Charge sheet is filed till now and Pending | Section 188, 153 r/w and 34 of IPC<br>Disobedience to order promulgated by public servant and giving provocation with intent to cause riot Violation of model code of conduct of Elections. |
| 2 | Bindover case before executive magistrate, Sirivella. | 2) Crime No. 28/2024 of Sirvella Police Station, Sirvella Dated: 1st week of April-2024 | Pending | Section 151 of Cr.P.C .<br>Preventive arrest No charge as it is Bind over case |
| 3 | Trial will be commenced before JFCM court, Koilakuntla. | Crime No. 24/2024 of Uyyalawada Police Station, Uyyalawada, Dated:28-03-2024 | No Charge sheet is filed till now and pending | Section 171 and 188 of IPC<br>Disobedience to order promulgated by public servant and giving provocation with intent to cause riot Violation of model code of conduct of Elections |
| 4 | Addl JFCM Court, Nandyal | Crime No. 140/2023 of Nandyal III town Police Station, Nandyal, Dated: Not known | Pending | Section 153(a), 505, 188, r/w 34 of IPC.<br>Promoting enemity statement conducting to public mischief disobedience order of public servant |
| 5 | Bindover case before executive magistrate, Nandyal. | Crime No. 133/2023 of Nandyal III town Police Station, Nandyal, Dated:09-09-2023 | Pending | Sections 151 of Cr.P.C .<br>Preventive arrest of commission of C.O. Bind over case |
| 6 | Asst Sessions Judge court, Nandyal | Crime No. 98/2023 of Nandyal Taluk Police Station, Nandyal, Dated:16-05-2023 | Charge Sheeted and No summons received from the Hon'ble Asst. Sessions Judge Court, Nandyal and is Pending | Sections 324, 307, 120 (b) of IPC.<br>Simple hurt, Attempt to commit murder by way of conspiracy |
| 7 | Bindover case before executive Magistrate, Allagadda. | Crime No. 7/2023 of Allagadda town Police Station, Allagadda, Dated: Not known. | Pending | Section 151 of Cr.P.C .<br>Preventive arrest of commission of C.O. Bind over case |
| 8 | JFCM court, Allagadda | Crime No. 36/2022 of Allagadda town Police Station, Allagadda, Dated:17-03-2020 | Charge Sheet filed and not yet numbered and is Pending | Sections 447, 384, 427, 120 (b) r/w 34 of IPC<br>Criminal trespass Extortion, mischief criminal intimidation with conspiracy |
| 9 | Charge Sheeted and Numbered as PRC 36/2022. Of XI Addl. Chief Metropolitan Magistrate Court, Ranga Reddy District, Telangana. | Crime No. 6/2021 of Boyinapalle Police Station, Hyderabad, Dated:06-01-2021 | Pending | Sections 147, 120(b), 452, 419, 341, 342, 506, 365, 324, 385, 395, 170, 467, 468, 471 and 420 of IPC r/w Section 149 of IPC.<br>House trespass, conspiracy, cheating wrongful restraint Kidnap and forgery for cheating and cheating with common intension |
| 10 | Charge Sheeted and not yet numbered before 1st Addl. JFCM cum CID designated Court, Kurnool. | Crime No.23/2020 of A.P. CID -II, Kurnool, Dated: Prior to 12-05-2020 | Pending | U/s 153 (a), 188, 505 (2), 506, 295 (a) of IPC, 54 DMA 2005.<br>Provocation with intent to cause riot injury, place of worship with intent to insult the religion Violation of orders of Public servant, threatening with unparliamentary language .. |
| 11 | Eliminated me from the Charge Sheet filed by Chinna Chowk Police Station, Kadapa. | Crime No. 72/2020 of Chinna Chowk Police Station, Kadapa, Dated:not known | Pending | Sections 120(b), 115, 302 r/w 34 of IPC and Section 25 (1) (b)(b) of ARMS Act..<br>Attempt of murder with conspiracy and possession of illegal arms |
| 12 | Trial will be commenced before JFCM Court, Allagadda. | Crime No. 277/2020 of Allagadda town Police Station, Allagadda, Dated:16-12-2020 | Pending | Sections 143, 188, 269, 341, r/w 149 of IPC.<br>Disobedience of order of public servant Wrongful restraint and violating police code with common intention. |

**(B)Details about cases of conviction for criminal offences:**

| S1.no. | Name of Court& date(s)of order(s) | Description of offence(s)& Punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | No | Not Applicable | Not Applicable |
| 2 | No | Not Applicable | Not Applicable |
| 3 | No | Not Applicable | Not Applicable |
| 4 | No | Not Applicable | Not Applicable |
| 5 | No | Not Applicable | Not Applicable |
| 6 | No | Not Applicable | Not Applicable |
| 7 | No | Not Applicable | Not Applicable |
| 8 | No | Not Applicable | Not Applicable |
| 9 | No | Not Applicable | Not Applicable |
| 10 | No | Not Applicable | Not Applicable |
| 11 | No | Not Applicable | Not Applicable |
| 12 | No | Not Applicable | Not Applicable |

**Sd/ AKHILA PRIYA BHUMA**
**Contesting Candidate Telugu Desam Party**
**134 - Allagadda Assembly Constituency**

---

# టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

**- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్**

**ప్రజాశక్తి - దేవనకొండ**

టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ తెలిపారు. గురువారం మండలంలోని కుంకనూరు, పొట్లపాడు, కొత్తపేట, కరిడికొండ, పాలకుర్తి, గుమ్మరాళ్ల, ఐరన్ బండ బి సెంటర్, తెర్నేకల్ గ్రామాల్లో పర్యటించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప, బిజెపి ఇన్‌ఛార్జీ వెంకట రాముడు ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కుంకనూరు గ్రామంలో సర్పంచి గొల్ల ఈరమ్మ, లక్ష్మన్న ఆధ్వర్యంలో మాజీ సర్పంచి కురువ ఆంజనేయ, బండారి రామాంజిని, విద్యా కమిటీ ఛైర్మన్ గోసి రంగస్వామి, జంగిలి శంకర్, జంగిలి పెద్ద గౌడప్పతోపాటు మరో 150 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలోకి చేరాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టిడిపి నాయకులు ఉచీరప్ప, బడిగింజల రంగన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, మలకన్న, రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, ఈదుల దేవర బండ సుభాన్, రాజశేఖర్ గౌడ్, రాజగోపాల్ గౌడ్, రాజా సాబ్, గిడ్డయ్య గౌడ్, పెద్దయ్య, మస్తాన్, వీరాంజనేయులు, కుమ్మరి కృష్ణ, నగేష్, తిమ్మప్ప, చిన్న రాముడు, లతీఫ్, బిజెపి, జనసేన నాయకులు రవి, బడే సాబ్, వీరేష్, జగదీష్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరుతున్న కుంకనూరు సర్పంచి గ్రూపు

# వెన్నుపోటు పొడిచిందెవరు..?

**- గుమ్మనూరు నారాయణపై వైసిపి కన్వీనర్ మారయ్య, ఎంపిటిసిలు, సర్పంచులు ఫైర్**

**ప్రజాశక్తి - చిప్పగిరి**

వైసిపిలోలో జగన్మోహన్ రెడ్డి దయాదాక్షిణ్యలతో రాజకీయ పదవులు పొంది రూ.కోట్లు సంపాదించింది ఎవరో ప్రజలకు తెలుసని వైసిపి మండల కన్వీనర్ మారయ్య, వైసిపి నాయకులు ధర్మేంద్ర, ఓలయ్య, నెమకల్లు ఎంపిటిసి బుడ్డి సుంకన్న, సర్పంచి ప్రేమ్‌కుమార్‌లు ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని కుందనగుర్తి గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుందనగుర్తి మాజీ సర్పంచి కొండా శేఖర్ స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. దౌల్తాపురం గ్రామంలో బంగారమ్మ అవ్వ పూజా కార్యక్రమానికి హాజరైన గుమ్మనూరు నారాయణ వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షిపై, మండలంలోని కొంతమంది ఎంపిటిసిలు, సర్పంచులపై చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. విరుపాక్షికి ప్రజల ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలూరు టికెట్ ఇచ్చారని తెలిపారు. ఓర్వలేక విరుపాక్షిపైనా, ఎంపిటిసిలు, సర్పంచుల పైనా ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. తాము జగన్ కోసం పని చేస్తామని, విరుపాక్షిని 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. చిప్పగిరి సర్పంచి దాసరి గోవిందరాజులు, దేగులపాడు జూటూరు లింగన్న, సత్తిరెడ్డి, కాజీపురం నాగరాజు, జూటూరు ఆంజనేయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

## బాబుతోనే భవిష్యత్తు : టిడిపి

**ప్రజాశక్తి - పెద్దకడబూరు**

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని టిడిపి నాయకులు తెలిపారు. గురువారం మండలంలోని ముచ్చిగిరి, నౌలేకల్, పెద్దకడబూరు గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరవ రమాకాంతరెడ్డి, హనుమంతరెడ్డి, మల్లికార్జున, కోడిగుడ్ల ఏసేపు, నరవ శశిరేఖ, చంద్రికమ్మ, భారతమ్మ, రమ్య, రాకేష్ రెడ్డి, దీపక్ తేజ, బసలదొడ్డి ఈరన్న, మల్లికార్జున, రామ్మోహన్ రెడ్డి, గోనుమాను నరసన్న, జనసేన మండల అధ్యక్షులు గణేష్ మాట్లాడారు. ఈనెల 13న జరిగే పోలింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి ఓటు వేయాలని కోరారు. 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న బాలనాగిరెడ్డి కనీసం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను కూడా పరిష్కరించ లేదని, అలాంటి బాలనాగిరెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. పెద్దకడుబూరు గ్రామ శివారులో ఉపాధి కూలీలతో నరవ రమాకాంతరెడ్డి సమావేశం నిర్వహించి, కూలీల భవిష్యత్తుకు చంద్రబాబుకు ఓటు వేయాలని కోరారు. టిడిపి నాయకులు ముచ్చిగిరి బెల్లం ఈరన్న, వెంకటేష్, నౌలేకల్ నరసింహులు, నాగేష్, అయ్యప్ప, మానప్ప, రాజు, రాఘవరెడ్డి, ఖాజా పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు షేక్ మియా మృతి

**ప్రజాశక్తి - గోనెగండ్ల**

మండలంలోని హెచ్.కైరవాడి మాజీ సర్పంచి, టిడిపి సీనియర్ నాయకులు షేక్ మియా (74) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. మియా టిడిపి ఆవిర్భావం నుంచి క్రియాశీలక కార్యకర్తగా ఉంటూ, మండల స్థాయితో పాటు నియోజకవర్గ నాయకునిగా గుర్తింపు పొందారు. కైరవాడి సర్పంచిగా గ్రామస్తులకు సేవలు అందించడంతో పాటు టిడిపి మండల కన్వీనర్‌గా పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు హైదరాబాదులో, చిన్న కుమారుడు, కోడలు ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పని చేస్తున్నారు. ఆస్ట్రేలియా నుంచి చిన్న కుమారుడు, కోడలు రాగానే శుక్రవారం ఉదయం ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి మియా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

## బాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టిడిపి

**ప్రజాశక్తి - కౌతాళం**

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, సురేష్ నాయుడు, అడివప్ప గౌడ్, చెన్న బసప్ప, వెంకటపతి రాజు, కొట్రేష్ గౌడ్, టిప్పు సుల్తాన్ తెలిపారు. గురువారం వల్లూరు, హాల్వి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలు చంద్రబాబు నాయుడు పాలనను కోరుకుంటున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. సతీష్ నాయుడు, స్టోర్ సిద్ధప్ప, గోవిందు, రాజానందు, సిద్ధు, ముకయ్య, గోపాల్ నాయక్, చంద్ర, బిజెపి నాయకులు హనుమంతు, మహబూబ్, జనసేన నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## రాఘవేంద్రరెడ్డి మాటలు హాస్యాస్పదం

**- వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీ మోహన్ రెడ్డి**

**ప్రజాశక్తి - కోసిగి**

మాట్లాడుతున్న మురళీమోహన్ రెడ్డి

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం కోసిగిలోని 3వ వార్డులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరబెట్ట గ్రామం గురించి రాఘవేంద్రరెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. గత టిడిపి హయాంలో దేవరబెట్ట గ్రామానికి ఒరిగిందేమీ లేదన్నారు. కందుకూరు లిఫ్ట్ ఇరిగేషన్ గురించి తెలుసుకొని మాట్లాడాలని, కందుకూరు లిఫ్ట్ టిడిపి ప్రభుత్వంలో వచ్చిందంటే ఆధారాలు చూపాలని సూచించారు. జగన్ హయాంలో తెచ్చామని బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. ప్రజలు నాలుగోసారి బాలనాగిరెడ్డికే పట్టం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎంపిపి లవకుశ ఈరన్న, బెట్టన్న గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్య రాజు, మహంతేష్ స్వామి, నాడిగేని నాగరాజు, జగదీష్ స్వామి పాల్గొన్నారు.

# బాబు మోసపూరిత హామీలను నమ్మొద్దు

**- వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి**

**ప్రజాశక్తి - పెద్దకడబూరు**

టిడిపి అధినేత చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దని వైసిపి నాయకులు తెలిపారు. గురువారం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో వైసిపి నాయకులు నరసప్ప, మారెన్న, ఈరన్న, అళ్లయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, సచివాలయ జెసిఎస్ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, కెజి.శివన్న, సర్పంచులు రామాంజనేయులు, ఇస్మాయిల్, హనుమంతు, మాజీ ఎంపిపి రఘురామ్ మాట్లాడారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డికి ఓటు వేయాలని కోరారు. ఏ కష్టమొచ్చినా 'నేనున్నాన'ంటూ వెన్నంటి ఉండే బాలనాగిరెడ్డిని నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైసిపి నాయకులు గజేంద్రరెడ్డి, విజేంద్రరెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకయ్య, మాజీ ఎంపిటిసి ఎల్లప్ప, ముక్కరన్న, అర్లప్ప, భీమన్న, గోవిందు, అంజినయ్య, నరసప్ప పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ప్రదీప్‌రెడ్డి


FORMAT C-1

(For Candidate to publish in News Paper, TV)

**Declaration about Criminal Cases**

(As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **B. SRAVAN KUMAR,** S/o. B. VENKATA NARAYANA D.No. 17-168, Kota Veedhi Nandyal Town Nandyal Dist.Andhra Pradesh

Political Party : **Independent**

Name of the Election : **General Elections to Legislative Assembly, Andhra Pradesh State - 2024**

Name of the Constituency : **139 - Nandyal Assembly Constituency**

**I, B. SRAVAN KUMAR,** S/o. **B. Venkata Narayana** a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

| | | | | |
|---|---|---|---|---|
| (a) | FIR No. with name and address of police station concered. | Cr.No. 95 of 2023 | III town Police station u/sec 370-A (2) IPC | Pending |
| (b) | Case No. with name of the court | CC.NO895/2018 CC.1088/2018 CC.733/2023 | NI ACT section 138 of the Nandyal Courts. | Pending |
| (c) | Whether any appeal as been filed against conviction order | CC No. 1089/2018 CRLA No. 22/2023 III ADJ Court Kurnool at nandyal (appeal) is pending | NI Act section 138 Spl Magis-trate Court Nandyal punishment imposed 6 months | Pending |

Sd/ B. SRAVAN KUMAR, 139 - Nandyal Assembly Constituency



FORMAT C-1

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court W.P.(Civil) No.538 of 2011(Public Interest Foundation & Ors Vs. Union of India & Anr)

Name of the address of the Candidate **DESAI GOUSE DESAI** S/o Late KHADER DESAI D, Aged 55 Years, resident of H.No.38-162, Minchin Bazar, Kurnool, Kurnool District, A.P. (Old address) & H.No.38- 2-280, Minchin Bazar, Kurnool, Kurnool District, (Present Address) Pin.518001, Andhra Pradesh.

Name of Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST) (CPI (M)**

Name of Election : **LEGISLATIVE ASSEMBLY ANDHRAPRADESH**

Name of constituency : **138-PANYAM ASSEMBLY CONSTITUENCY,**

I **DESAI GOUSE DESAI** (Name of candidate, a candidate for the above Mentioned Election, declare for Public information the following my criminal antecedents): (A) Pending Criminal Cases.

| SI. No. | Name of Court | Case No. and dated | Status of case | Section(s) of Acts Concerned and Brief Description of Offence(s) |
|---|---|---|---|---|
| 1. | Crime No.51/2013 of Kurnool I Town PS, Assistant Senior Civil Judge Court, Adoni, Kurnool Dist. | SC. No. 137/2016 Dt. 25-11-2023 | Case on Court Trail | U/Sec.353, 354, 506, 509 r/w 34 IPC Kurnool I Town PS, Allegation me assault to deter duty of public servant, outraging modesty of women, criminal intimidation etc., |
| 2. | Crime No.172/2019 of Kurnool II Town PS, VI Addl. Dist. Sessions Judge Cum SC ST Court, Kurnool | SC/ST/SC No.163/ 2020 | Case on Court Summon | U/Sec.447, 506 r/w 34 IPC & Sec.3(i)(r), 3(1) (s) SC ST (POA) Act Allegation against mecriminal trespass, crl. intimidation, abuse in the name of caste in public etc., |
| 3. | Crime No.393/2020 of Kurnool II Town PS, Judicial First Class magistrate Cum Prohibition & Excise Court, Kurnool | C.C. No.1576/ 2021 Dt. 27-7-2021 | Case on Court summons | U/Sec.341, 188, r/w 34 IPC Allegation against mewrongful restraint, disobedience to public order etc., |
| 4. | Crime No.414/17 of Kurnool III Town PS, Judicial First Class magistrate Cum Prohibition & Excise Court, Kurnool | CC 238/2018 27-11-2018 | Case on Court summons | U/Sec.143, 188, 341, 353, 435 r/w 149 IPC Allegation against me unlawful assembly, disobedience to public order, outrage of modesty of women, mischief by fire etc., |

(B) Details about Cases of convocation for criminal Offences

| Sl | Name of Court and Date(s) of Order (s) | Description of Offence(s) and Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | Nil | Nil | Nil |

Sd/- DESAI GOUSE DESAI, MLA Contesting Candidate, 138- PANYAM ASSEMBLY CONSTITUENCY,

# కళాశాలల గుర్తింపులను రద్దుచేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సిలబస్ ముందుగా బోధిస్తున్న జూనియర్ కళాశాలల గుర్తింపులను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అమర్‌బాబు అన్నారు. గురువారం, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి గురవయ్య శెట్టికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు అమర్ బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ కర్నూలు నగరంలోని ప్రైవేట్, కార్పోరేట్ కళాశాలలైన నారాయణ, మోషన్, శ్రీచైతన్య, ఆచార్య . ఎస్ ఆర్ జూనియర్ కాలేజీలు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తున్నారని అన్నారు. మార్కులు ఇంప్రూవ్‌మెంట్ పేరుతో ఫెయిల్ అయిన విద్యార్థులకు క్లాసులను నిర్వహిస్తున్నట్లు యాజమాన్యాలు పేర్కొంటున్నాయన్నారు. ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రత్యేక తరగతులను నిర్వహించడం సరైనది కాదని వెంటనే సంబంధిత కళాశాలలో సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నగర నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐఒ గురువయ్య శెట్టికి వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు అమర్‌బాబు

## నగరూరు సుబ్రమణ్యం వర్ధంతి సందర్భంగా నిత్యావసరాలు పంపిణీ

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ :** విష్ణు కన్‌స్ట్రక్షన్స్ అధినేత నగరూరు సుబ్రమణ్యం పదవవర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వద్ధాశ్రమాలు , పిల్లల అనాథఆశ్రమాల్లో పలుసేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు నగరూరు సుబ్రమణ్యం ట్రస్ట్ అధ్యక్షురాలు నగరూరు శమంతకమణి తెలిపారు. శమంతకమణి మాట్లాడుతూ ఎన్ సుబ్రమణ్యం వర్ధంతి సందర్భంగా ఒక వద్ధాశ్రమంలో నిత్యావసరాలైన గోదుమ రవ్వప్యాకెట్, ఆయిల్, పండ్లు ,ఇతర తినుబండారాలను, మరొక వద్ధాశ్రమం , పిల్లల అనాథ ఆశ్రమాల్లో పండ్లు ,ఇతర తినుబండారాలను పంపిణీ చేశామన్నారు. మాట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలతో పాటు నిరంతరం పిల్లలకు ,అమ్మాయిలకు తైక్వాండో , కరాటే వంటివి, ఆత్మరక్షణ ,శారీరక వ్యాయామం శిక్షణలు ఇప్పిస్తున్నామన్నారు. ఈ శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా పాల్గొని ముందున్నారన్నారు. నిరంతరం ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలుకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరూరు కుటుంబ సభ్యులు శ్రీనివాసరావు, దీప్తి, రాఘవేంద్ర, హిమబిందు, డాక్టర్ సంజీవ్,డాక్టర్ అమితలు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో నిత్యవసారాలు, పండ్లు, తినుబండారాలు పవంణీ చేస్తున్న శంమంతకమణి, తదితరులు

# ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి- మద్దికేర

ఇండియా వేదిక అభ్యర్థులు కర్నూలు ఎంపి అభ్యర్థి రాం పుల్లయ్యను, పత్తికొండ సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రయ్యను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు కోరారు. మద్దికెరలో ఇండియావేదిక నాయకులు సమావేశమయ్యారు. రామాంజనేయులు మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం 2004 ఎన్నికల్లో యుపిఎకు వామపక్ష పార్టీల మద్దతు ఇచ్చామన్నారు. యుపిఎకు మద్దతిచ్చిన ఫలితంగానే ఆనాడు అటవీ సంరక్షణ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ చట్టం, మహిళల సమాన ఆస్తి హక్కు చట్టం, వంటి సానుకూలమైన చట్టాలను తీసుకొచ్చిన ఘనత వామపక్ష పార్టీదన్నారు. కేంద్రంలో పదేళ్లగా పాలిస్తున్న బిజెపి దుష్ట పాలనగా ఉందన్నారు. దేశ సంపదంతా, రెండు కుటుంబాలకే అప్పచెప్పి, 45శాతం సంపద కేంద్రీకతించ్చారన్నారు. నిత్యవసర వస్తువులు గ్యాస్, పెట్రోల్, డీజిల్, ధరలను అత్యధికంగా పెంచి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజానీకం బాగుపడాలంటే ఇండియా వేదిక గెలుపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు, వల్లిబాష, పాల్గొన్నారు.

మాట్లాడుతున్నసిపిఐ నేత రామాంజనేయులు

## పెద్దపాడు సమస్యల పరిష్కారానికి సిపిఎం గెలవాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని పాణ్యం నియోజకవర్గంలో ఉన్న 36వ వార్డు పెద్దపాడులో కాంగ్రెస్, సిపిఐ కాంగ్రెస్ బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు. నాయకులు సి.గోవిందు. కె.మద్దిలేటి, ఎస్.గోపి, పి.నాగరాజు, అర్.మద్దిలేటి, ఎన్.నాగరాజు, జయన్న, గోవిందు పెద్దపాడు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య గురించి స్త్రీల మరుగుదొడ్ల సమస్య గురించి ప్రజలపై వేస్తున్న పన్నుల భారం గురించి చెప్పారు. టి.రాముడు మాట్లాడుతూ కర్నూలు కార్పొరేషన్‌లో పెద్దపాడు గ్రామం విలీనమై 12 సంవత్సరాలవుతున్నా నేటికీ రోజు తాగేందుకు మంచినీళ్లు ఇవ్వకపోవడం చాలా దారుణం అన్నారు. తాగడానికి మంచినీళ్ల కోసం ట్యాంకర్ల కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ప్రజలు ఎంతో నమ్మకంతో రెండుసార్లు ఎమ్మెల్యేగా కార్పొరేటర్‌గా వైసిపి ని గెలిపించిన ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కరించడంలో మహిళలకు మరుగుదొడ్లు నిర్మించడంలో శ్రద్ధ లేదని విమర్శించారు. కాంగ్రెస్ సిపిఐ పార్టీలు బలపరుస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి డి .గౌస్ దేశాయ్ సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి వేయించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపాడు వార్డు సిపిఎం పార్టీ కార్యకర్తలు హమాలీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**41 వార్డులో :** 41వవార్డు శిల్పా అపార్టుమెంట్, వసుంధర అగ్రి హోమ్స్, వసుంధర ఇండిపెండెంట్ హౌసెస్ కాలనీలలో సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి. గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీలలో రోడ్లు, నీళ్ల సౌకర్యం, దోమల నివారణ, కరెంటు అసౌకర్యం, పార్కుల నిర్మాణం తదితర సమస్యలతో ప్రజలు బాధపడుతున్న గత 15 సంవత్సరాలుగా వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ప్రజలు సిపిఎం నాయకుల దృష్టికి ప్రజలు తెచ్చారు. కాలనీలకు వచ్చే ప్రధాన రహదారులు గుంతలమయంతో అసౌకర్యంగా ఉన్నాయని, అయినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ప్రజలు తమ ఇబ్బంది ప్రచార బృందానికి తెలియజేశారు. ఐద్వా జిల్లా నాయకురాలు అరుణ, ఆవాజ్ కమిటీ నాయకులు అబ్దుల్లా, సిపిఎం జిల్లా నాయకులు గోవిందు, సిపిఎం కార్యకర్తలు మద్దిలేటి, జగదీశ్వర్ గౌడ్, శివన్న, భీసన్న ,ప్రవీణ్, మస్తాం, రాజు పాల్గొన్నారు.

ప్రచారంలో సిపిఎం నాయకులు గోవిందు, తదితరులు


**IN THE COURT OF THE JUDICIAL FIRST CLASS MAGISTRATE COURT :: KOILKUNTLA**

C.C. No. 205/2018

Karnati Prathap Reddy, S/o. Late Chalapathi Reddy, Aged 55 years, Hindu, Business, R/o. Koilkuntla Village and Mandal, Nandyal District.

.... Complainant

// Versus //

Seege Yella Reddy, S/o. S. Sundara Rami Reddy, Aged 44 years, Hindu, Business, R/o. Mettupalle Village, Owk Mandal, Nandyal District.

..... Accused

**PROCLAMATION REQUIRING THE APPEARANCE OF A PERSON ACCUSED (Section 82 of Cr.P.C.)**

Whereas Complaint has been made before me that Seege Yella Reddy S/o. S. Sundara Rami Reddy R/o. Mettupalle Village, Owk Mandal, Nandyal District has committed the offence of Dishonour of Cheque punishable Under Section 138 and 142 of N.I Act and it has been returned to a Warrant of Arrest there upon issued that the said Seege Yella Reddy cannot be found and where as it has been shown to my satisfaction that the said Seege Yella Reddy has absconded.

Proclamation is hereby made that the said Seege Yella Reddy of Accused in this Case is required to appear at Koilkuntla before this Court to answer the said Complaint on the 4th Day of June 2024.

**By Court Order**

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆంజనేయులు , ఆటో డ్రైవర్లు

## చలివేంద్రం ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్లు

ప్రజాశక్తి-మద్దికేర

మద్దికేర మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీ బస్టాండ్‌లో గ్రామంలో ఉండే ఆటో డ్రైవర్లు అందరూ కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారని యూనియన్ అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం చేశామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పాలకులు బస్టాండ్ పరిసరాలలో ఏర్పాటు చేయలేకపోవడంతో ఆటో యూనియన్ సభ్యులు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో దేవా, ఉలిగప్ప, రంగడు, అనీల్ ,రాముడు ,సురేంద్ర ,నాయుడు, లాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ శకుంతలకు రాజీనామా అందజేస్తున్న వాలంటీర్లు

## 21 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి సి బెళగల్

సి బెళగల్ లోని 21 వాలంటీర్లు గురువారం రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ శకుంతల మీడియాలో పేర్కొన్నారు. మండలంలో వాలంటీర్లు రాజీనామా చేయకుండా ప్రచారంలో పాల్గొన రాదని ఎవరైనా రాజీనామా చేయాల్సి వస్తే తమకు సమర్పించాలన్నారు.

## చదువు 'కొన'లేని వారికి చదువుకోగలిగే అవకాశం

గ్రామీణ పేద బాలికలకు సువర్ణ అవకాశం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వావిలాల కృష్ణమూర్తి ఎడ్యుకేషనల్ ట్రస్టు కర్నూలు వారు గ్రామీణ పేద బాలికల కొరకు ఉచిత విద్య, వసతి, అన్ని సౌకర్యాలతో బాటు రాబోయే (2024-2025) విద్యాసంవత్సరం నుండి అందచేస్తున్నారు. 2024-2025 విద్యా సంవత్సరం నుండి గ్రామీణ పేద బాలికల కొరకు ఆధునిక సౌకర్యాలతో బాటు ఉచిత విద్యను అందించనున్నట్లు వావిలాల కృష్ణమూర్తి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ వావిలాల కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. మే నెలలోని అన్ని ఆదివారాలలో ఉదయం 9.30 కు ప్రవేశ పరీక్ష ఉంటుందని, 6,7 తరగతులలో చేరాలనుకునే గ్రామీణ బాలికలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. 6,7 తరగతులలో చేరిన బాలికలు 10వ తరగతి వరకు ఉచిత విద్యను ఆధునిక సౌకర్యాలతో పొందుతారన్నారు. ఆర్థికంగా వెనుకబడి చదువుకునే అవకాశం లేని బాలికలు సంతోషంగా చదువుకునే అవకాశం వావిలాల కృష్ణమూర్తి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అవిజ వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి, రామాంజనేయులు, విజయ్ కుమార్, వావిలాల మురళీధర్, కళ్యాణదుర్గం స్వర్ణలత పాల్గొన్నారు. వివరాలకు 9848626114లేదా 9000911477 నంబర్ల ను సంప్రదించవచ్చని తెలిపారు.

## కంభదహాల్ లో ఎబిఎం నూతన ఆలయ ప్రతిష్ట ప్రార్థనలు

ప్రజాశక్తి సి బెళగల్

సి బెళగల్ మండలం కంభదహాల్‌లో ఎబిఎం నూతన ఆలయం ప్రతిష్ట ప్రార్థనలు గురువారం వేడుకగా సాగాయి. బాలలు, పెద్దలు పాటలతో అలరించారు. స్థానిక సంఘకాపరి వెంకట్రాముడు సమక్షంలో వచ్చిన వాక్య పరిచయాలు తదితరులు సందేశం అందించారు.ఎస్‌సి కాలనీలో ప్రతి ఇంటా సంబరాలు చేసుకున్నారు.

ప్రజాశక్తి 11
శుక్రవారం 03 మే 2024

## టిడిపిని వీడి వైసిపిలోకి చేరిక

**ప్రజాశక్తి - ఆత్మకూర్**

ఆత్మకూరు పట్టణంలోని అర్బన్ కాలనీ, వెంగల్ రెడ్డి కాలనీ వాసులు దాదాపు 100 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపి సీనియర్ నాయకులు జెడ్డు శ్రీనివాస్ రెడ్డి, జయకృష్ణ ఆధ్వర్యంలో వైసిపిలో గురువారం చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు ఎస్ఎస్ సయ్యద్ మీర్, ఉపాధ్యక్షులు నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్ విజయ్ చౌదరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవకాశమిస్తే అభివృద్ధికి కృషి

### - బిఎస్‌పి డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి రాముడు

**ప్రజాశక్తి - బేతంచెర్ల**

ఒక్క సారి అవకాశం ఇస్తే రాజకీయాలతీతంగా బడుగు బలహీన వర్గాల వారందరి అభివృద్ధికి కృషి చేస్తానని బహుజన సమాజ్ వాది పార్టీ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి రాముడు అన్నారు. బేతంచర్ల పట్టణంలో ఆ పార్టీ నాయకులు ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాముడు మాట్లాడుతూ బీఎస్పీని ఆదరించి అమూల్యమైన ఓటు ఏనుగు గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## వైసిపి సోషల్ మీడియా కో- కన్వీనర్ టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి- నందికొట్కూరు టౌన్**

వైసిపి సోషల్ మీడియా కో-కన్వీనర్ పసుల శ్రీనివాసులు నాయుడు నందికొట్కూరు 2వ వార్డు కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కష్టపడాలని మాండ్ర శివానందరెడ్డి కోరారు. పసుల శ్రీనివాసులు నాయుడు, టిడిపి నాయకులు జమీల్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మాటలు ప్రజలు విశ్వసించరు : భూమా

**ప్రజాశక్తి - చాగలమర్రి**

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డిని ఎవరు విశ్వసించరని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి, జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని నగల పాడు, కేపి తండా, మూడురాళ్లపల్లె, డి.వనిపెంట, కొత్తపల్లి గ్రామాలలో వారు విస్తృతంగా ప్రకటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఆళ్లగడ్డ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ , ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిల సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా నాయకులు బంగారు రాము యాదవ్, టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి , జనసేన నాయకులు జున్ను ప్రసాద్ రెడ్డి, సుబ్బయ్య, షాకీర్ బాష, హనీష్, గుత్తి నరసింహుడు, వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీరెడ్డి, రమణా రెడ్డి, మోహన్, దస్తగిరి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణాలు మాఫీ

### - ప్రత్యేక హోదా మీద మొదటి సంతకం
### - కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహా యాదవ్

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి జంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ నంధ్యాల పట్టణంలో శ్రీనివాస నగర్, పద్మావతి నగర్, టెక్కే ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. దేశములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చుకొని, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసుకుందామని చెప్పారు. వైసీపీ నంద్యాల ఎంపీగా ఉన్న పోచా బ్రాహ్మనంద రెడ్డి 5 సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడ ఈ రాయలసీమకు కావలసిన ప్రత్యేక ప్యాకేజి కానీ, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా విషయంలో కానీ, బీసీ, ఎస్సీ , ఎస్టీ, మైనారిటీ లకు జరుగుతున్న అన్యాయలకు సంబంధించిన విషయాలను కానీ, మహిళాలపై జరుగుతున్న దాడులపై కానీ ఏ రోజూ పార్లమెంట్‌లో మాట్లాడలేదన్నారు. రైతులకు

సంబంధించిన వాటిపై కూడ ఈ పెద్ద మనిషిని నోరు విప్పడన్నారు. ప్రాంతంలో రైతులు వర్షాలు లేకవిలవిలలాడుతుంటే, రైతులు నష్టాల పాలవుతుంటే కనీసం రైతుల పంట నష్ట పరిహారం గురించి ఏనాడూ పార్లమెంట్ లో మాట్లాడలేదన్నారు. ఎంపీగా మరల గెలచి రైతులకు, వారిని నమ్మి ఓటు వేసిన వారికి పంగ నామాలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాడన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు సంబంధించిన రూ.2 లక్షల రూపాయలు రుణమాఫీ చేయడంతోపాటు వంట గ్యాస్ సిలిండర్ కేవలం రూ.500కే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రాష్టానికి మొట్ట మొదటి సంతకం ప్రత్యేక హెూదా పైననేనన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నేత దాచురి రామిరెడ్డి : యుటిఎఫ్

**ప్రజాశక్తి - బనగానపల్లె**

ఉపాధ్యాయ ఉద్యమ నేత దాచురి రామిరెడ్డి అని యుటిఎఫ్ జిల్లా సహా అధ్యక్షులు కే సత్య ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఎన్ ప్రతాప్ ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దాచురి రామిరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధ శతాబ్దం పాటు ఉపాధ్యాయ ఉద్యమమే ఊపిరిగా, పోరాటలే జీవితంగా రామిరెడ్డి పని చేశారన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ యు దస్తగిరి, గౌరవ అధ్యక్షులు బి సుధాకర్, సహాధ్యక్షులు శ్రీ కష్ణయ్య, ఆర్థిక కార్యదర్శి ఎం విజయ్ కుమార్, జిల్లా కౌన్సిలర్లు ఎన్ సతీష్, మల్లికార్జున, లక్ష్మీ నాయక్, కే గోపాల్ వై మనోహర, కే యం నాగరాజు కుమార్ బాబుసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి 20 కుటుంబాలు చేరిక

**ప్రజాశక్తి - చాగలమర్రి**

స్థానిక మెయిన్ బజార్‌లోని ప్రదీప్ ఫొటో స్టూడియో కాలనీకి చెందిన కమిని నాగరాజు, కమిని వెంకట సుబ్బమ్మ, ప్రదీప్, మహేంద్ర, విజయతోపాటు 20 కుటుంబాలు భూమా అఖిలప్రియ సమక్షంలో గురువారం టిడిపిలో చేరాయి. భూమా అఖిలప్రియ వీరందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ భూమా కుటుంబంపై నమ్మకంతో, చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పించి వారికి అండగా ఉంటామన్నారు. రాబోవు ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ ఆన్సర్ భాష, నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, ఆలంసా గారి మౌలాలి, జెట్టి నాగరాజు , బ్రహ్మం, హనీఫ్, అబ్దుల్లా, టైలర్ ఖాదర్, కేఆర్‌కే రవి జెట్టి ప్రసాద్, కామిశెట్టి రమేష్, అబ్దుల్లా, హనీఫ్, జెట్టి సాయి, జెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ మండలంలో బైరెడ్డి శబరి విస్తృత ప్రచారం

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

నంద్యాల పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి గురువారం ఉయ్యాలవాడ మండలంలో ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియతో కలిసి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రతి కుటుంబానికి ఉజ్వల భవిష్యత్తు.. రాష్ట్రం అభివద్ధి పథంలో వెళ్లాలంటే టిడిపికి పట్టం కట్టాలన్నారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో జనసేన తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెల సుధాకర్ రెడ్డి, టిడిపి ఉయ్యాలవాడ మండల నాయకులు కుడాల నారాయణరెడ్డి, శేఖర్ రెడ్డి, తుడుములదిన్నె మోహన్ రెడ్డి, అనంత రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు లావాదేవీలపై నివేదికలు ఇవ్వండి : కలెక్టర్

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బ్యాంక్ లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజు నివేదికలు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శ్రీనివాసులు అన్ని బ్యాంకుల రీజినల్ మేనేజర్‌లకు సూచించారు. గురువారం ఆయన చాంబర్లో బ్యాంక్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అనుమానాస్పద బ్యాంక్ లావా దేవీలపై పర్యవేక్షిస్తూ డేటాను లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ద్వారా అందజేయాలని రీజినల్ బ్యాంక్ మేనేజర్లను సూచించారు.

కాంగ్రెస్‌లో చేరిన వారితో తోగూరు ఆర్థర్

## కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరిక

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్**

నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 11, 7వ వార్డులకు చెందిన ప్రజలు నందికొట్కూరు నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మొహమ్మద్ షరీఫ్, 7వ వార్డు సుహానా మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ శంషాద్, సయ్యద్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోగురు ఆర్థర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన 11వ వార్డు పెద్ద స్వాములు, దస్తిమాబు, మేరమ్మ, సుబ్బమ్మ, మరియమ్మ, శకుంబి ,మౌలా బి, మున్ని, శివమ్మ, లలితమ్మ, జరీనా, మహబూబి, దివాన్, 7వ వార్డు కరిమున్నీసా, అక్బర్ హుస్సేన్ , శంషాద్, రఫియా ,మహబూబ్బి ,ముంతాజ్ బేగం, పర్వీన్, షబానా, పావని, పద్మావతి, శివమ్మ, వనజ ,కళావతి, ఉస్మాన్ బి, రహమత్ బి, తదితరులకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోగూరు ఆర్థర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరులో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రచారం

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ :** నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని గెలిపించాలని కోరుతూ గురువారం నందికొట్కూరు పట్టణంలోని హాజీ నగర్, మారుతి నగర్ కాలనీలలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాలనీవాసులను అభ్యర్థించారు. బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొల్లవరంలో టిడిపి నేతల రోడ్డు షో

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు మండలంలోని బొల్లవరం గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య అధ్యక్షతన నాయకులు ప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుషో కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి వెంకట రమణయ్య ప్రచారం

**ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్**

నంద్యాల ఎంపీ స్వతంత్ర అభ్యర్థి బెస్త గగ్గెర వెంకట రమణయ్య గురువారం శ్రీశైలం, లింగాల గట్టు, సున్నిపెంట తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు. తాను ఎంపీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో అభ్యర్థి వెంట వైవి సుబ్బయ్య, అనుకల శ్రీనివాసులు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు వైసిపిలో చేరిక

**ప్రజాశక్తి - బనగానపల్లె**

పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆవుకు మండలం మంగపేట గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి సమక్షంలో వైసీపీలో గురువారం చేరారు. మంగంపేట శివ, శివరాం, మౌలాలి, భూపాలు, మనోజ్, మంజునాథ్, చంద్ర, మధు కుమార్, మహేంద్ర, మురళీకృష్ణ, మద్దిలేటి స్వామి, శ్రీనాథ్, రమణయ్య, సురేష్,మహేష్,రమేష్, రామాంజనేయులు, వెంకటేష్, శ్రీను, రామకృష్ణలకు కాటసాని ఓబుల్ రెడ్డి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాటసాని ఓబుల్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరుతున్న టిడిపి నాయకులు

## అభివృద్ధి చేశాం...ఆదరించండి : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-ఆళ్లగడ్డ**

నియోజకవర్గాన్ని తాను ఎంతో అభివృద్ధి చేశామని.. రానున్న ఎన్నికల్లో మరోసారి తనను ఆదరించాలని శాసనసభ్యులు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్ర రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం దొర్నిపాడు మండలంలో తాలుకా వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డితో కలిసి రోడ్డు షోలో పాల్గొన్నారు. భాగ్యనగరం, రామచంద్రపురం, కొండాపురం, అర్జునపురం, అమ్మిరెడ్డి నగరం, క్రిష్టిపాడు, గోవిందిన్నె, గుండుపాపల గ్రామాలలో వారు ఇరువురు కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్స్ ద్వారా ప్రజలకు పాలనను చేరువచేసింది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఫ్యాన్ ప్రభంజనానికి సైకిల్ బంగాళాఖాతంలో కలిసిపోతుం దన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. తాలుకా వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి పెద్ద ఎత్తున సంక్షేమం, గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కే దక్కుతుందన్నారు.

రోడ్డు షో లో పాల్గొన్న గంగుల, భూమా కిషోర్ రెడ్డి

తాలుకాలో పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ పివి శివరామిరెడ్డి, సర్పంచ్ మాధవి లత పాల్గొన్నారు.

ఆర్కే దుద్యాలలో ప్రచారం చేస్తున్న మురళీకృష్ణ సోదరి శైలజ

# అన్ని వర్గాలకు పెద్దపీట

## ఆర్కే దుద్యాలలో మురళీకృష్ణ సోదరి ప్రచారం

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తుందని కోడుమూరు కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ సోదరి శైలజ పేర్కొన్నారు. గురువారం కర్నూలు మండలంలోని ఆర్కే దుద్యాల గ్రామంలో సోదరుడు మురళీకృష్ణ తరపున ప్రచారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఇక్కడ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ ఫలాలు మరింత సులువుగా అందుతాయని పేర్కొన్నారు. ఇక్కడ తన సోదరుడు , పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాంపుల్లయ్య యాదవ్‌లకు ఓటు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# జూన్ 21న 4వ స్నాతకోత్సవం

**ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్**

జూన్ 21న రాయలసీమ విశ్వవిద్యాలయ 4వ స్నాతకోత్సవం నిర్వహించే అవకాశం ఉందని వైస్ ఛాన్సలర్ సుధీర్ ప్రేమ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గవర్నర్ కార్యాలయం నుండి వచ్చిన సమాచారం మేరకు వచ్చే నెలలో స్నాత కోత్సవ వేడుకలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. మిగిలిన పూర్తి వివరాలను త్వరలోనే తెలియజేస్తామని పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన పార్టీలను ఓడించండి

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు మహిళలు

**ప్రజాశక్తి- కర్నూల్ కలెక్టరేట్**

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బిజెపి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని డిసిసి అధ్యక్షుడు కె.బాబురావు, కర్నూలు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జిలాని బాష పేర్కొన్నారు.కర్నూలు నగరానికి చెందిన ఎనిమిదవ వార్డు పెద్ద పడఖానకు చెందిన యువకులు డిసిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం ఆధ్వర్యంలో ఒబేదుల్లా ఖురేషి, అక్రమ్ ఖురేషి, రియాజ్, భాస్కర్, షబ్బీర్, ఆదాబ్ మొదలగు రెండు వందలమంది యువకులు , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ప్రమీల ఆధ్వర్యంలో బండిమెట్ట, జోహరాపురం, లక్ష్మీ నగర్ ప్రాంతాలకు చెందిన కళ్యాణి, సురేఖ, మునీశ్వరమ్మ, సజీవ, సోనీ, లక్ష్మీదేవి తదితర 150 మంది మహిళలు పార్టీలో చేరారు. గురువారం వారందరికీ డిసిసి అధ్యక్షుడు కె. బాబురావు. షేక్ జిలాని బాష కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరు వారు మాట్లాడుతూ దేశంలో మోడీ గ్రాఫ్ పడిపోతుందని, రాహుల్ గాంధీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు.ఈ ఎన్నికలతో మోడీ పతనం ప్రారం భమవుతుందని రాహుల్ గాంధీ ప్రధాని అయితే రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ విభజన చట్టంలోని అన్ని అంశాలను పరిష్కరిస్తారన్నారు. రాష్ట్రానికి గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ, వృద్ధులకు వితంతువులకు 4000, వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తామని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో మహాత్మా

సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు బాబురావు

గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోనికి వచ్చిందన్నారు. ఉపాధి కూలీలకు రోజు కూలి కనీసం రూ.400 వేతనం వర్తింప చేస్తామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు అమలు చేస్తామన్నారు. కెజి నుండి పిజి వరకు ఉచిత విద్య అమలు చేస్తామని, ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం కింద సంవత్సరానికి రూ.లక్ష అనగా ప్రతినెల రూ.8333 వర్తించేలా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి గౌరవాధ్యక్షులు ఉండవల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు బి.బతుకన్న జిల్లా కాంగ్రెస్ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, డిసిసి ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ గుప్త, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ప్రమీల, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎ.లలిత, హైమావతి, సలోమి, స్వప్న, మాణిక్యమ్మ పాల్గొన్నారు.

# డాక్టర్ సతీష్ ఇంటింటి ప్రచారం

**ప్రజాశక్తి-కర్నూలు క్రైం**

కోడుమూరు మండలం ఆమడగుండ్ల గ్రామంలో వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీగా బివై రామయ్యను గెలిపించాలని కోరారు. కోడుమూరు నియోజకవర్గాన్ని మోడ్రన్ తయారు చేస్తామని హామీ ఇచ్చారు . తాగు, సాగునీరు, రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో పేద ప్రజలకు మరింతగా మంచి జరిగేలా ఉందని అభిప్రాయపడ్డారు.. గతంలో జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చడని ఇప్పుడు ఇస్తున్న హామీలన్నీ కూడా తప్పక నెరవేస్తాడని అన్నారు.. జగన్ పరిపాలనలో ప్రజలంతా సుఖశాంతులతో ఉన్నారని, ప్రతి పేదవాడికి, కుల మతాలకు అతీతంగా లబ్ధి జరిగిందని అన్నారు.. చంద్రబాబు చేస్తున్న కుట్రలకు ప్రజలంతా గమనించి చంద్రబాబు, తన అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతయ్యేలా తీర్పు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయ్యాలని కోరారు.



ప్రజలకు వైసిపి మేనిఫెస్టోను వివరిస్తున్న కోడుమూరు అభ్యర్థి డాక్టర్ ఎ.సతీష్

# పోలింగ్ కేంద్రాల తనిఖీ

**ప్రజాశక్తి-తుగ్గలి**

మండలం పరిధిలోని శభాష్ పురం గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పోలింగ్ జనరల్ అబ్జర్వర్ మీరా తారీక్ హలి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13 తేదీన జరగచున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అక్కడ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్కు కావలసిన పరిక రాలను సరిచూసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షర్మిల, రేవెల్లి ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, వీఆర్వో రామాంజనేయులు, ఎస్సై రామాంజనేయులు పాల్గొన్నారు.

పోలింగు కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు

తాగునీటి సమస్య గురించి తెలుసుకుంటున్న టి.రాముడు , తదితరులు

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

పాణ్యం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థిని గెలిపిస్తే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు అన్నారు. గురువారం కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని పాణ్యం నియోజకవర్గం 37వ వార్డు ఉల్చాల రోడ్డులో ఉన్న స్కందాన్సి లోటస్, స్కందాన్సి ఐ.బిస్కస్, స్కందాన్సి గ్రీన్వెల్ కాలనీలలో సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని జిల్లా నాయకులు మాజీ కార్పొరేటర్ ఎన్.అలివేలు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.అరుణ. సిపిఎం నాయకులు డి. అబ్దుల్ దేశాయ్, ఎం. భాస్కర్ ఎస్. సత్యం, నయీమ్, వార్డు కార్యకర్తలు హమాలి కార్యకర్తలు ఇంటింటి ప్రచార క్యాంపెయిన్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ కాలనీలతో పాటుగా కల్లూరు కాలనీలకు రోజు తాగేందుకు మంచినీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌లో విలీనమై 25 యేళ్లు కావస్తున్నా రోజు తాగేందుకు మంచినీళ్లు ఇవ్వకపోవడం చాలా దారుణమని ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్లు ప్రజల కష్టాలు పట్టించుకోలేదని విమర్శించారు. సిపిఎం ఎమ్మెల్యేగా డి గౌస్ దేశాయ్‌ని గెలిపిస్తే రోజు తాగేందుకు మంచినీళ్లు అందిస్తామని తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం : బిసి

**ప్రజాశక్తి - సంజామల**

రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, బనగానపల్లె టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారం సంజాలమ మండలం అక్కంపల్లి, నొస్సం గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే బిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాలు అంటూ జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు కావాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాది ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం, రూ. 4000 పించన్ ఇస్తారని చెప్పారు. ప్రాజెక్టులు నిర్మించాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఇప్పుడు ఉండే రాష్ట్ర పరిస్థితిని బాగుపరచాలంటే చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని, ఈ నెల 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బైరెడ్డి శబరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు గాదంశెట్టి వెంకటేశ్వర్లు, రమణయ్య, రాఘవ, మధుసూదన్ రెడ్డి, వెంకట సుబ్బన్న పాల్గొన్నారు.

### కరెంట్ బిల్లులతో ప్రజల నడ్డి విరిచిన వైసిపి ప్రభుత్వం : బిసి ఇందిరా రెడ్డి

**బనగానపల్లె :** కరెంటు బిల్లులు పెంచి వైసిపి ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచిందని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని టంగుటూరు, అప్పలపురం, కైప గ్రామాలలో ప్రజాగళం కార్యక్రమంలో బిసి ఇందిరా రెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 13న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. టిడిపి నాయకులు టంగుటూరు శివ, పుల్లారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, వెంకటరమణ, దాదు వీరాంజనేయరెడ్డి, కైపా రఘునాథ్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బిసి ఇందిరా రెడ్డి



అక్కంపల్లి, నొస్సం గ్రామాలలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

### తల్లికి వందనం ద్వారా ఏడాదికి రూ.15వేలు : బిసి క్షీరారెడ్డి

**కొలిమిగుండ్ల :** టిడిపి అధికారంలోకి రాగానే తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15వేలు అందిస్తారని బనగానపల్లె టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి కోడలు బిసి క్షీరారెడ్డి పేర్కొన్నారు. కొలిమిగుండ్ల మండలం ఉమ్మాయపల్లి గ్రామం, ఉమ్మాయపల్లి తండా గ్రామాలలో నిర్వహించిన ప్రజాగళం పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఆమె సూపర్ 6 భవిష్యత్తు గ్యారంటి పథకాల గురించి వివరించారు. టిడిపి అభ్యర్థి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు పులి ప్రకాష్ రెడ్డి, నారాయణమ్మ, రామ్మోహన్ నాయక్, గోపాల్ రెడ్డి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.